విశాలాంధ్ర గుంటూరు జిల్లా

బొమ్మదేవర వెంకటేశ్వరరావుకు సన్మానం

విశాలాంధ్ర-తెనాలి : పనిలో నిజాయితీ, పారదర్శకత ఉంటే మంచి ఆరోగ్యం, ఆయుష్షు పెరుగుతుందని వక్తలు అన్నారు. ప్రముఖ సామాజిక సేవకుడు బొమ్మదేవర వెంకటేశ్వరరావు మండల లీగల్ సర్వీసు మెంబరుగా ప్రభుత్వం నియమించిన దృష్ట్యా స్థానిక పెన్షనర్ కార్యాలయంలో అభినందసభ ఏర్పాటు చేశారు. బొమ్మదేవర వెంకటేశ్వరరావు పలు సంఘాలకు చేసిన సేవలు ముఖ్యంగా పెన్షనర్స్ సీనియర్ సిటిజన్స్ రైల్వేసీజనర్స్, పట్టణ స్మశానాల కమిటీలలో నిబద్ధతతో ఆయన చేసిన సేవలను కొనియాడారు. బొమ్మదేవర వెంకటేశ్వరరావును వివిధ అసోసియేషన్ల ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పట్టణ పరిసరప్రాంత అభివృద్ధి అధ్యక్షుడు దర్శి కోటేశ్వరరావు, మాచిరాజు రామకృష్ణమూర్తి, మొవ్వా సత్యన్నారాయణ కమల్‌కుమార్, అజ్గర్ అలి, సోమయ్య శాస్త్రి, గరికపాటి సుబ్బారావు, అవుతు వెంకటరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

హిందీ భాష నేర్చుకోవాలి

విశాలాంధ్ర-పొన్నూరు: బాపూజీ హిందీ విద్యాలయం రెండు దశాబ్దాలు పూర్తి చేసుకుని మూడవ దశాబ్దంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భంలో ఇటికంపాడు రోడ్డులో గల కాంతారావు స్కూలు(శ్రీరామ హైస్కూలు) విద్యార్థులకు మంగళవారం స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూలు హెడ్ మాస్టారు విజయ్ బాబు, బాపూజీ హిందీ విద్యాలయమును అభినందించారు. వాసవి క్లబ్ వనిత ప్రెసిడెంట్ నేరేళ్ల హరిప్రియ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సమ్మర్‌లో జరుగు స్పోకెన్ హిందీ క్లాసులకు హాజరయ్యి హిందీ నేర్చుకోవాలని, రాష్ట్ర భాష గౌరవాన్ని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమానికి కెవిఎస్ రాజేష్, ఎం కుషీద్, జి.రాజేష్ బాబు, ఎం.సంధ్యారాణి, ఎం గౌతమ్, వాసవి క్లబ్ స్వర్ణపురి కపుల్స్ వైస్ ప్రెసిడెంట్ ఎన్ గురు రమేష్, వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలు ఎన్ హరిప్రియ, డేవిడ్ పాల్గొన్నారు. బాపూజీ హిందీ విద్యాలయం ప్రిన్సిపాల్ ఆలపాటి శ్రీనివాస్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

మచిలీపట్నం తరలివెళ్లిన జనసైనికులు

విశాలాంధ్ర-తాడికొండ : జనసేన ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని లామ్ గ్రామానికి చెందిన జనసైనికులు బుధవారం మచిలీపట్నం వెళ్లారు. బాడుగ ఆటోలో మజ్జిగ రమ్ములను తరలించారు. పవన్ కళ్యాణ్ నాయకత్వం వర్ధిల్లాలి అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకులు ఎం.సూర్యనారాయణ, అహ్మద్ బాబు, గోలి లక్ష్మణస్వామి, వి.సత్యనారాయణ, గోలి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పేదల ప్రాణాలతో ప్రభుత్వ వైద్యులు చెలగాటం..

- సరైన పరికరాలు లేకుండా ఆపరేషన్
- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి
- ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ డిమాండ్

విశాలాంధ్ర-గుంటూరు : పేదల ప్రాణాలతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాల వైద్యులు చెలగాటమాడుతున్నారని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. సరైన పరికరాలు లేకుండా గుండె ఆపరేషన్ చేసిన వైద్యునిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏఐఎస్ఎఫ్-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి ఎస్కే వలి మాట్లాడుతూ దావీదు అనే వ్యక్తి(65) తన గుండె సమస్య రీత్యా ప్రభుత్వ ఆసుపత్రిలో చేరగా ఆపరేషన్ థియేటర్‌లో సరైన సర్జికల్ పరికరాలు లేకపోవడంతో ప్రముఖ గుండె వైద్యులు గోపాలకృష్ణ గోఖలే ఆపరేషన్ చేయలేనని చెప్పారని, కానీ ఆసుపత్రి వైద్యులు మాత్రం ఆపరేషన్ నిర్వహించారన్నారు. వినియోగంలో లేని పరికరాలతో క్లిష్టమైన ఆపరేషన్ ఎలా చేశారని ప్రశ్నించారు. తక్షణమే ఆ రోగికి రియాంజియోగ్రామ్ పరీక్ష నిర్వహించిన అతని ఆరోగ్య పరిస్థితిని తెలియజేయాలని డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి బందెల నాసర్ జీ మాట్లాడుతూ పేద ప్రజలు ప్రభుత్వంపై, వైద్యులపై నమ్మకంతో ఆసుపత్రికి వస్తుంటే వారి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని మండిపడ్డారు. నిండు గార్భిణీలు ప్రసవం కోసం ఆసుపత్రికి వెళ్తితే వారికి ఎటువంటి సదుపాయాలు కల్పించకుండా ఒకే బెడ్‌ను ఇద్దరికీ కేటాయిస్తున్నారని వాపోయారు. ఒకపక్క వైద్య మంత్రి విడదల రజిని సొంత జిల్లాలో ఉంటూ కూడా గర్భవతుల వేదన వినబడటం లేదా అని ప్రశ్నించారు. అధికారుల సమావేశాలకు మాత్రం వందల అడుగులతో ఉన్న సమావేశ మందిరాలను కేటాయిస్తున్నారు కానీ రోగులకు మాత్రం ఏ సదుపాయం కల్పించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే మరొక వార్డును గర్భిణీలకు కేటాయించాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చైతన్య, నగర కార్యదర్శి చల్లా మరియాదాసు, ఏఐఎస్ఎఫ్ నగర కార్యదర్శి యశ్వంత్, సాయి, అమరనాథ్, సుభాని, అరుణ్, చందు, కార్తీక్, వీరంజినేయులు, స్టీఫెన్ తదితరులు పాల్గొన్నారు.

విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి తోడ్పాటు అందించాలి : పావులూరి



విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పావులూరు హనుమంతరావు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శాసన మండలి సభ్యులు, రాష్ట్ర బీసీ సంఘం చైర్మన్ జంగా కృష్ణమూర్తి నేతృత్వంలో శాసన మండలి సభ్యులు లేళ్ల అప్పిరెడ్డితో కలిసి తాడేపల్లిలో జరిగిన విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశంలో చర్చించిన అంశాలకు సంబంధించిన వినతిపత్రాన్ని ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డిని కలిసి అందజేశారు. ఈ సందర్భంగా పావులూరు హనుమంతరావు మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీశ్రీశ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి మఠం, వసతి గృహాల నిర్మాణం కొరకు ప్రత్యేక నిధులు, స్థలం కేటాయించాలని, 400 సంవత్సరాల క్రితమే కాలజ్ఞానం ద్వారా భవిష్యత్ వర్తమానం సంబంధించి అనేక అంశాలను వివరించి సమసమాజ స్థాపనే లక్ష్యంగా భగవంతుని రూపంలో మానవ అవతారంలో ఉండి ఆయన ఆచరించి సమాజానికి సేవ చేసిన మహోన్నత వ్యక్తి పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి మఠాన్ని తిరుమల తిరుపతి దేవస్థానంలో ఏర్పాటు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం త్వరితగతిన కృషి చేయాలని, సెప్టెంబర్ 17వ తేదీ విరాట్ విశ్వకర్మ భగవానుని యజ్ఞ ఉత్సవాలకు ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆరాధన ఉత్సవాలకు టీటీడీ నుండి పట్టు వస్త్రాలను రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్పించాలని కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు ఇచ్చిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకారులకు మంగళ సూత్రాలకు హక్కు దారులుగా చట్టం చేయడం, దొంగ బంగారం కేసులో స్వర్ణకారులను ఇబ్బంది గురిచేసే జీవో నెంబర్ 272 సవరణ చేయడం, కార్పొరేట్ జువెలరీ షాప్ ల ద్వారా వచ్చే 2శాతం సేస్‌కు సంబంధించిన డబ్బులు విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి కేటాయించాలని, తదితర సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిని పరిష్కరించి విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతికి తోడ్పాటున అందించాలని కోరారు.

పార్కులు, వాకింగ్ ట్రాక్‌ల అభివృద్ధికి కార్యాచరణ : కమిషనర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: ప్రజలకు ఆహ్లాదాన్ని పంచి, పచ్చదనం ద్వారా ఆరోగ్యాన్ని అందించే పార్కులు, వాకింగ్ ట్రాక్ ల అభివృద్ధికి నగరపాలక సంస్థ ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేసిందని నగర కమిషనర్ కీర్తి చేకూరి అన్నారు. మంగళవారం కమిషనర్ గాంధీ పార్క్, చుట్టగుంట వాకింగ్ ట్రాక్, జంక్షన్ తదితర ప్రాంతాల్లో పరి శీలించి, అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్ అధికారులకు, కాంట్రాక్టర్లకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో ఇప్పటికే పలు ప్రాంతాల్లో పార్కులను అభివృద్ధి చేసి, ప్రజలకు అందుబాటులోకి తెచ్చామని, గాంధీ పార్క్ పనులు కూడా తుది దశకు చేరుకున్నాయని అన్నారు. పనుల్లో ఎక్కడా జాప్యం లేకుండా చూడాలన్నారు. అనంతరం చుట్టగుంట చెరువు వాకింగ్ ట్రాక్ అభివృద్ధి పనులు పరిశీలించి, పనుల జాప్యం డి.ఈ.ఈ.ని వివరాలు అడిగి తెలుసుకొని పనులు వెంటనే చేపట్టాలని ఆదేశించారు. చుట్టగుంట వాకింగ్ ట్రాక్, జంక్షన్‌లు నగరంలోకి వచ్చే ప్రధాన మార్గంలో ఉన్నందున గుంటూరు నగర ఖ్యాతిని ఇనుమడించేలా మోడల్ ఉండాలని స్పష్టం చేశారు. అనంతరం బుడంపాడులో అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న వెంచర్‌ను పరిశీలించి, కొలతలు తనిఖీ చేసి నిబంధనలు ఖచ్చితంగా పాటించాలన్నారు. పర్యటనలో ఎస్.ఈ. భాస్కర్, సిటి ప్లానర్ మూర్తి, డిప్యూటీ సిటి ప్లానర్ కోటయ్య, ఈ.ఈ.లు సుందర్రామి రెడ్డి, కోటేశ్వరరావు, కార్పొరేటర్లు అడకా పద్మావతి, అచ్చాల వెంకటరెడ్డి, రోషన్, డి.ఈ.ఈ.లు శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

ప్రజా వైద్యశాలలో అభివృద్ధి సలహా సంఘం సమావేశం

విశాలాంధ్ర-దుగ్గిరాల : గ్రామ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిపై అపోహలను పోగొట్టుకోవాలని ఎంపీపీ దానబోయిన సంతోష రూపావాణి అన్నారు. మండల కేంద్రమైన దుగ్గిరాలలో మంగళవారం ప్రజా వైద్యశాల అభివృద్ధి సలహా సంఘం సమావేశం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఎంపీపీ దానబోయిన సంతోష రూపవాణి హాజరయ్యారు. అనంతరం ప్రజా వైద్యశాలలోని డాక్టర్ ఇన్నారావు ఆధ్వర్యంలో ఔషధాలు, పరికరాలు, రక్త నమూనా యంత్రాలు పరిశీలించి వైద్యులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎంపీపీ సంతోష రూపవాణి మాట్లాడుతూ గ్రామ ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రిపై అపోహలను పోగొట్టుకోవాలని, ఆరోగ్య కేంద్రంలో 24 రకాల మందులు, 17 రకాల రక్త పరీక్షలు ఉచితంగా చేయడం జరుగుతుందన్నారు. ఆస్పత్రికి సంబంధించిన విషయాలను తెలుసుకొని వాటిని సమావేశంలో ఆమోదించడం జరిగిందన్నారు. మంగళగిరి శాసనసభ్యులు ఆళ్ళ రామకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి ఏర్పాటు చేయడానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఇన్నరావు, ఎం.కృష్ణవేణి, సి.ఇందిరా, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు దానబోయిన వెంకటేశ్వరరావు, మారుతివరప్రసాద్, మున్నంగి శ్రీనివాసరావు, జ్ఞానమ్మ, హిమాంబి, రాజు, కాజా, భాగ్యలలిత, రాజ్యం, హుస్సేన్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

జన సేనా నాయకులు భారీ ర్యాలీ

విశాలాంధ్ర-ఫిరంగిపురం: యర్రగుంట్ల పాడు గ్రామానికి చెందిన గ్రామ సర్పంచ్, జనసేనా పార్టీ జిల్లా కార్యదర్శి తడవర్తి కేశవరావు(కేశవ్) ఆధ్వర్యంలో జనసేనా నాయకులతో కలిసి ఫిరంగిపురంలో మంగళవారం భారీ ర్యాలీ నిర్వహించారు. పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుక సందర్భంగా కృష్ణాజిల్లా మచిలీపట్నంలో పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ తలపెట్టిన భహిరంగ సభకు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కార్లలో తరలి వెళ్ళారు. రానున్న ఎన్నికల్లో జనసేనా భారీ మెజార్టీతో అధికారంలోకి వస్తుందని సంబరాలు చేసుకుంటూ నినాదాలు చేసుకుంటూ సందడి చేశారు.

ఎల్ఐసీ కార్యాలయం వద్ద కాంగ్రెస్ ధర్నా

విశాలాంధ్ర-మంగళగిరి : కొత్తపేటలోని ఎల్ఐసీ కార్యాలయం ఎదుట ఎస్‌బీఐ, ఎల్ఐసీల వద్ద ఆదానీ దోసుకున్న సంపదను రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ ఎస్‌బీఐ, ఎల్ఐసీల నుంచి సంపద దోచుకున్న ఆదానీకి అండగా ఉన్న మోదీ ప్రభుత్వానికి ప్రజలు తగిన బుద్ధి చెప్పాలన్నారు. కేంద్ర ప్రభుత్వం అదానీ దోచుకున్న సంపదను రికవరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దేశబోయిన శ్రీనివాసరావు, కంతేటి జీవన్ సాగర్, కొప్పాల కృష్ణారావు చౌదరి, గోలి సాంబశివరావు, షేక్ సుభాని, షేక్ చాంద్ భాష తదితరులు పాల్గొన్నారు.

అందమైన చేతి వ్రాతతో ఉజ్వల భవిష్యత్తు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే చక్కటి చేతివ్రాత అలవాటు చేస్తూ వారి మానసిక ఎదుగుదలకు పునాదులు వేస్తున్నామని ప్రజ్ఞ పాఠశాల విద్యాసంస్థల కరస్పాండెంట్ నాయుడు చక్రనాగ్ పేర్కొన్నారు. స్థానిక నగరంపాలెం ప్రజ్ఞ పాఠశాలలో లూసిడా హ్యాండ్ రైటింగ్ శిక్షకులు రవికుమార్ నేతృత్వంలో విద్యార్థులకు చేతి వ్రాతపై శిక్షణ ఇచ్చి వారికి జ్ఞాపికలు అందించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చక్రనాగ్ మాట్లాడుతూ గుండ్రటి అందమైన చేతివ్రాత వ్రాసే విద్యార్థులు మానసికంగా చక్కటి పరిపక్వత కలిగి అన్ని సబ్జెక్టులపై అవగాహన కలిగి ఉంటారని చెప్పారు. తద్వారా ప్రతి సబ్జెక్టుపై పట్టు కలిగి ఆసక్తితో నేర్చుకొని మంచి మార్కులు సాధిస్తారని తెలియజేశారు. అ రహస్యాన్ని గుర్తు ఎరిగిన తాము ప్రాథమిక దశ నుండే చక్కటి చేతి వ్రాత వ్రాసే విధంగా శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు, ఇంచార్జ్ షేక్ సిరాజ్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగులను నిర్మూలిద్దాం

విశాలాంధ్ర-గుంటూరు : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం సందర్భంగా పట్టిచెరుకూరు మండల పరిధిలోని వింజనంపాడు సీఎస్ఆర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా కాట్రపాడు పీహెచ్‌సీ వైద్యాధికారి గుమ్మడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన పిల్లల కోసం నులిపురుగులను నిర్మూలిద్దామని తెలిపారు. పిల్లల కడుపులో నులిపురుగులు ఉన్నట్లయితే పోషకాహార లోపం రక్తహీనత వల్ల నీరసంగా ఉంటారని, శారీరక మానసిక ఎదుగుదల లోపాలను కలిగి ఉంటారని అన్నారు. ఎస్టీయూ గుంటూరు జిల్లా అధ్యక్షులు గేరా మోహనరావు మాట్లాడుతూ నులిపురుగుల నుంచి రక్షణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు డి.సుధీర్, వీరయ్య, ఆరోగ్య సిబ్బంది కె.శేషగిరి రాజు, ఏఎన్ఎం సుధారాణి, కుమారి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

18న విజ్ఞాన్స్‌లో క్యాన్సర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్

విశాలాంధ్ర-గుంటూరు : విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఈ నెల 18న వరల్డ్స్ లార్జెస్ట్ సెర్వికల్ క్యాన్సర్ అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, సీపీవోఐల(కలెక్టివ్ పవర్ ఆఫ్ వన్ ఇంటర్నేషనల్, యూఎస్ఏ) సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు వర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య అవేర్‌నెస్ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ప్రొఫెసర్ పి.నాగభూషణ్ మాట్లాడుతూ ప్రపంచంలో సెర్వికల్ క్యాన్సర్ సమస్యతో ప్రతి రెండు నిమిషాలకు ఒక మహిళ, మన దేశంలో అయితే ప్రతి 8 నిమిషాలకు ఒక మహిళ మృతి చెందుతున్నారని వెల్లడించారు. మహిళలకు అవగాహన కల్పించేందుకు విజ్ఞాన్స్ యూనివర్సిటీ పూనుకుందని తెలియజేసారు. ఇంతమందికి ఒకేసారి అవగాహన కల్పించడం ఇదే మొదటసారని.... గిన్నిస్ వరల్డ్ రికార్డుకు ప్రయత్నం చేస్తున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

గ్రంథాలయాలపై మరింత దృష్టి సారించాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: విద్యార్థులు, ఉద్యోగులు, ఇతరులకు గ్రంథాలయాల ఉపయోగాలపై అవగాహన కల్పించాల్సిన బాధ్యత గ్రంథాలయాధికారులపై ఎంతైనా ఉందని గుంటూరు జిల్లా గ్రంథాలయ చైర్మన్ బతుల్ల దేవానంద్ అన్నారు. ఫిరంగిపురం శాఖ గ్రంథాలయాన్ని మంగళవారం సందర్శించిన చైర్మన్ గ్రంథాలయంలో పుస్తకాలు, దిన పత్రికలను పరిశీలించి రికార్డులను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రంథాలయ అభివృద్ధికి కృషి చేయాలని గ్రంథాలయాధికారి సత్య శిరీషకు చైర్మన్ సూచించారు. సిబ్బంది జేమ్స్, స్వీపర్లు చైర్మన్ వెంట ఉన్నారు.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

గుంటూరు మెయిన్ బ్రాంచి, యస్.వి.ఆర్. ఎంపైర్, శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001. ఫోన్స్ : 0863-2223997/ 2220519, E-mail : iob0028@iob.in

ఈ-వేలం అమ్మకము ప్రకటన

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 తో చదవబడే రూల్ 8(6) తో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద బ్యాంకుకు తనఖా వుంచిన స్థిరాస్తుల యొక్క ఈ-వేలము అమ్మకము నోటీసు. ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచి అధీకృత అధికారి ముఖ్యముగా ఋణగ్రహీత(లు)/ హామీదారు మరియు సాధారణ ప్రజానీకానికి నోటీసుఇచ్చి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు ఈ దిగువ పేర్కొన్న ఋణఖాతాకు తనఖావుంచిన చరాస్తి/స్థిరాస్తులను స్వాధీనత తీసుకోవడమైనదని మరియు సదరు తనఖా ఆస్తులను "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆవిధంగానే మరియు ఉన్నది ఉన్నట్లుగానే" విక్రయించు హక్కుతో బ్యాంకు బకాయిలు మరియు దిగువ పేర్కొన్న విధముగా వడ్డీ మరియు ఖర్చులు రాబట్టుటకు, ఋణగ్రహీత బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు చట్టపు సెక్షన్ 13(4) లోని అధికారములు వినియోగిస్తూ సదరు ఆస్తులను ది.30-03-2023 న విక్రయించుట ద్వారా బ్యాంకు బకాయిలు తదుపరి వడ్డీ మరియు ఖర్చులు రాబట్టవలెనని దిగువ సంతకందారు ప్రతిపాదించడమైనది.

ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్ అధీకృత అధికారి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీచేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఋణఖాతాకు చెందిన ఆస్తిని "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ ఆవిధంగానే మరియు ఉన్నది ఉన్నట్లుగానే" పై ఆస్తిని విక్రయించు హక్కుతో బ్యాంకు బకాయిలు మరియు దిగువ పేర్కొన్న విధముగా వడ్డీ రాబట్టుటకు దిగువ పేర్కొన్న ఆస్తిని స్వాధీనపరుచుకొన్నారు. ఋణగ్రహీత బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు చట్టపు సెక్షన్ 13(4) లోని అధికారములు వినియోగిస్తూ సదరు ఆస్తిని విక్రయించుట ద్వారా బ్యాంకు బకాయిలు రాబట్టవలెనని దిగువ సంతకందారు ప్రతిపాదించుచున్నారు. వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi. ఈ-వేలం ప్లాట్‌ఫారము ద్వారా దిగువ సంతకము దారుచే అమ్మకము నిర్వహించబడును.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా : మెస్సర్స్ భవ్యశ్రీ చల్లీస్ ఎక్స్‌పోర్ట్స్ తరఫున యజమాని : శ్రీమతి గొట్టం రాధ, డి.నెం.14/ఎ/బి, ఎ.పి.యమ్.సి. మార్కెట్ దగ్గర, జి.టి. రోడ్, గుంటూరు-522001(ఋణగ్రహీత), 2) శ్రీమతి గొట్టం రాధ, ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, పద్మజ టవర్స్, కుందుల రోడ్, వయా శివం మెరిట్ స్కూల్, వయా ఎ.పి.హెచ్.బి. కాలనీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ (ఋణగ్రహీత మరియు తనఖాదారు), 3) గొట్టం వెంకటరెడ్డి, ఫ్లాట్ నెం.103, గ్రౌండ్ ఫ్లోర్, పద్మజ టవర్స్, కుందుల రోడ్, వయా శివం మెరిట్ స్కూల్, వయా ఎ.పి.హెచ్.బి. కాలనీ, గుంటూరు మునిసిపల్ కార్పొరేషన్ (తనఖాదారు మరియు హామీదారుడు).

యన్‌పిఎ తేది : 30-06-2019	డిమాండ్ నోటీసు తేది : 16-07-2019
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.30-06-2019 నాటికి బకాయి రూ.3,15,49,084/- ప్లస్ తదుపరి జమకూడు వడ్డీ మరియు ఇతర ఖర్చులు.	
స్వాధీనత తేది : 24-12-2019	
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.24-12-2019 నాటికి బకాయి రూ.3,35,20,354/- (అక్షరాల మూడు కోట్ల ముప్పైఐదు లక్షల ఇరవై వేల మూడు వందల యాభైనాలుగు రూపాయలు మాత్రము) మరియు తదుపరి జమకూడు వడ్డీ మరియు ఖర్చులు.	

లోకల్ గవర్నమెంట్‌కు చెల్లించవలసిన ఆస్తి పన్ను, వాటర్ బిల్స్ మొ॥నవి ఏదేని చెల్లించవలసి ఉంటే ఆసక్తిగల బిడ్డర్లు విచారించుకొనవలయును మరియు విజయవంతమైన బిడ్డరు సదరు బకాయిలను చెల్లించవలెను. తేది.28-02-2023 నాటికి బకాయి రూ.4,90,50,216/- (అక్షరాల నాలుగు కోట్ల తొంభై లక్షల యాభై వేల రెండు వందల పదహారు రూపాయలు మాత్రము) మరియు కాంట్రాక్చువల్ రేటు ప్రకారం బకాయి చెల్లించునాటికి అయ్యే ఖర్చులు తదుపరి జమకూడు వడ్డీ, ఖర్చులు మొ॥నవి.

స్థిరాస్తుల వివరములు

1) ది.06-01-2016 నాటి విక్రయ దస్తావేజు నెం.197/2016 ప్రకారం గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం శివారు, చల్లావారిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, చల్లావారిపాలెం గ్రామము, సర్వే నెం.డి 816/జి, ఫ్లాట్ నెం.7 & 14 నందు గొట్టం వెంకటరెడ్డి, తండ్రి : రామకోటి రెడ్డికి చెందిన 336 చ॥గ॥లు లేదా 280.93 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : 24' వెడల్పుగల రోడ్డు రాకపోకలకు వదిలినది -28'; దక్షిణం : అమ్మకముదారుకు చెందిన ఫ్లాట్ నెం.7 మరియు ఫ్లాట్ నెం.14 లోని స్థలము 108'; పడమర : 24' వెడల్పుగల రోడ్డు రాకపోకలకు వదిలినది -28'; ఉత్తరం : ఫ్లాట్ నెం.8 లోని స్థలము నుండి కొంత విస్తీర్ణము 51' మరియు ఫ్లాట్ నెం.13లోని స్థలము కొంత విస్తీర్ణము ప్లాన్ ప్రకారం మొత్తం 108'.

రిజర్వు ధర : రూ.43,01,000/-, ధరావత్తుసొమ్ము : రూ.4,30,100/-

2) ది.17-10-2012 నాటి విక్రయ దస్తావేజు నెం.10174/2016 ప్రకారం గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామపంచాయతీ, అంకిరెడ్డిపాలెం గ్రామము, సర్వే నెం.డి 816/జి, ఫ్లాట్ నెం.8 & 13, ఫ్లాట్ నెం.8 (170 చ॥గ॥లు), ఫ్లాట్ నెం.13 (190 చ॥గ॥లు) గొట్టం రాధ, భర్త : గొట్టం వెంకటరెడ్డికి చెందిన 360 చ॥గ॥లు లేదా 300.99 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : అమ్మదారు వదిలిన 24' వెడల్పుగల రోడ్డు -30'; దక్షిణం : ఫ్లాట్ నెం.14 యొక్క స్థలము 108'; పడమర : అమ్మదారు వదిలిన 24' వెడల్పుగల రోడ్డు -30'; ఉత్తరం : ప్లాన్ ప్రకారం ఫ్లాట్ నెం.9, 12 లోని స్థలము 108'.

రిజర్వు ధర : రూ.46,10,000/-, ధరావత్తుసొమ్ము : రూ.4,61,100/-

3) ది.07-08-2013 నాటి విక్రయ దస్తావేజు నెం.6768/2013 ప్రకారం గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామము శివారు, చల్లావారిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, చల్లావారిపాలెం గ్రామము, సర్వే నెం. 807/సి1, ఫ్లాట్ నెం.26 నందు మొత్తం ఎ.1-95 సెంట్ల విస్తీర్ణములో దక్షిణం వైపునగల 1003.11 చ॥గ॥ల విస్తీర్ణములో గొట్టం వెంకటరెడ్డి, తండ్రి : రామకోటి రెడ్డికి చెందిన 596.44 చ॥గ॥లు లేదా 498.68 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : లక్ష్మిరెడ్డి నాగిరెడ్డి యొక్క భూమి -88'; దక్షిణం : ప్లాన్ ప్రకారం ఫ్లాట్ నెం.13, 14 లోని స్థలము 61'.; పడమర : అమ్మదారు వదిలిన 30' వెడల్పుగల రోడ్డు -88'; ఉత్తరం : గొట్టం రాధ అమ్మిన ఫ్లాట్ నెం.26 లోని ఉత్తరం వైపు పోర్షన్ -61'.

రిజర్వు ధర : రూ.76,35,000/-, ధరావత్తుసొమ్ము : రూ.7,63,500/-

4) ది.07-08-2013 నాటి విక్రయ దస్తావేజు నెం.6767/2013 ప్రకారం గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, అంకిరెడ్డిపాలెం గ్రామము శివారు, చల్లావారిపాలెం గ్రామపంచాయతీ ఏరియా, అంకిరెడ్డిపాలెం గ్రామము, సర్వే నెం. 807/సి1, ఫ్లాట్ నెం.26 నందు మొత్తం ఎ.1-95 సెంట్ల విస్తీర్ణములో ఉత్తరం వైపునగల 1003.11 చ॥గ॥ల విస్తీర్ణములో గొట్టం రాధ, భర్త : గొట్టం వెంకటరెడ్డికి చెందిన 406.67 చ॥గ॥లు లేదా 340.02 చ॥మీ॥ల విస్తీర్ణముగల రెసిడెన్షియల్ ఖాళీ భూమికి సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : లక్ష్మిరెడ్డి నాగిరెడ్డి యొక్క భూమి -60'; దక్షిణం : గొట్టం వెంకటరెడ్డి అమ్మిన ఫ్లాట్ నెం.26 లోని దక్షిణం వైపు పోర్షన్ -61'; పడమర : అమ్మదారు వదిలిన 30' వెడల్పుగల రోడ్డు -60'; ఉత్తరం : ప్లాన్ ప్రకారం ఫ్లాట్ నెం.27, 28 లోని స్థలము 61'.

రిజర్వు ధర : రూ.52,06,000/-, ధరావత్తుసొమ్ము : రూ.5,20,600/-

5) షెడ్యూలు - ఎ : ది.22-01-2015 నాటి విక్రయ దస్తావేజు నెం.655/2015 ప్రకారం గుంటూరు జిల్లా, నల్లపాడు సబ్ జిల్లా, గుంటూరు మునిసిపల్ పరిధిలోని నల్లపాడు గ్రామము, సర్వే నెం.175/ఎ, 176/ఎ నందు గొట్టం వెంకటరెడ్డి, తండ్రి : రామకోటి రెడ్డికి చెందిన మొత్తం 1971 చ॥గ॥ల విస్తీర్ణములో 868.4 చ॥గ॥ల విస్తీర్ణముగల స్థలము అందులో అవిభాజ్యపు, అనిర్దేశ్యపు భాగమైన 39.22 చ॥గ॥లు లేదా 32-79 చ॥మీ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : మార్తల రమాదేవి, ద్వారచాల తిరుపతిరెడ్డి, ఆత్మకూరి లక్ష్మీసుజాతలకు చెందిన ఆస్తి -128'; దక్షిణం : ద్రోణవల్లి రమేష్‌కు చెందిన ఆస్తి 62'-06"; పడమర : 30 అ॥ల వెడల్పుగల రోడ్డు -128'; ఉత్తరం : 33 అ॥ల వెడల్పుగల రోడ్డు 60'.

షెడ్యూలు - బి : పద్మజ టవర్స్, గ్రౌండ్ ఫ్లోర్ లో గొట్టం వెంకటరెడ్డి, తండ్రి : రామకోటి రెడ్డికి చెందిన ఫ్లాట్ 103కి చెందిన ప్లింత్ ఏరియా 950 చ॥అ॥ల విస్తీర్ణము, ఉమ్మడి ఏరియా కలుపుకొని మరియు కారు పార్కింగ్ గల ఒక ఫ్లాట్‌కు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : తూర్పు : ఉమ్మడి వరండా; దక్షిణం : శూన్యాకాశము; పడమర : శూన్యాకాశము; ఉత్తరం : శూన్యాకాశము.

రిజర్వు ధర : రూ.30,40,000/-, ధరావత్తుసొమ్ము : రూ.3,04,000/-

ఈ-వేలము యొక్క తేది మరియు సమయము : ది.30-03-2023 న ఉ॥గం॥10:30 ని॥ల నుండి మ॥గం॥ 12:30 ని॥ల వరకు. వేలము పొడిగింపు సమయము 10 నిమిషాల వ్యవధి. ఈ-వేలం పోర్టల్ : https://www.mstcecommerce.com/auctionhome/ibapi	
ఉద్దేశించిన బిడ్డర్లు/ కొనుగోలు దారులు వారి మొబైల్ నెంబరు మరియు ఇ-మెయిల్ ఐడి ని ఉపయోగించి https://www.mstcecommerce.com/auctionhome/ibapi పోర్టల్‌లో నమోదుచేసుకోవాలి. ఇంకా అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయాలని వారు అభ్యర్థించారు. కెవైసి పత్రాలు ధృవీకరించబడిన తర్వాత ఇ-వేలం సేవా ప్రదాత (2 పని రోజులు పట్టవచ్చు) ఉద్దేశించిన బిడ్డర్లు/ కొనుగోలు దారులు తమ గ్లోబల్ EMD వాలెట్ ఖాతాలో ఆన్‌లైన్ మోడ్‌ను ఉపయోగించి EMD మొత్తాన్ని ది.29-03-2023 లోపు సాయంత్రం 4.00 గం.లకు బదిలీ చేయవలెను.	
బిడ్ పెంపుదల మొత్తం : రూ.1,00,000/-	వేలం పొడిగింపు సమయము : 10 నిమిషాలు
బ్యాంక్ వారికి తెలిసినంతవరకు ఎటువంటి తాకట్టు ఋణభారాలు లేవు.	
ఆస్తిని తనిఖీచేయు తేది మరియు సమయం : ది.15-03-2023 నుండి బ్యాంకు వారి పనివేళలలో ముందస్తు అనుమతితో	

*చట్టబద్ధమైన బకాయిలు కన్నా బ్యాంకు బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం దయచేసి సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్‌లో లింకును చూడగలరు. 1) https://www.ibapi.in 2) https://www.mstcecommerce.com/auctionhome/ibapi లేదా బ్యాంక్ వెబ్‌సైట్ www.iob.in ను సందర్శించగలరు.

ఇతర పూర్తి వివరముల కొరకు సంప్రదించండి బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, గుంటూరు మెయిన్ బ్రాంచి, యస్.వి.ఆర్. ఎంపైర్, శనక్కాయల ఫ్యాక్టరీ రోడ్, కొత్తపేట, గుంటూరు-522001 వారి ఆఫీస్ పనిచేయు వేళలలో, ఫోన్ నెం.0863-2223997/ 2220519, మొబైల్ నెం.: 8433061178 & 9441240538.

సర్వీస్ ప్రొవైడర్ : మెస్సర్స్ MSTC లిమిటెడ్, రిజిస్టర్డ్ ఆఫీస్ : 225-సి, ఎ.జె.సి. బోస్ రోడ్డు, కోల్‌కత్త-700020 (కాంటాక్ట్ ఫోన్ నెం. & టోల్ ఫ్రీ నెంబర్స్ : 033-22901004, ఆపరేషన్ టైమ్ హెల్ప్‌డెస్క్ : ఉ॥8.00 గం॥ల నుండి సా॥8.00 గం॥ల వరకు.

తేది : 13-03-2023, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, సంగడిగుంట, ఐపిడి కాలనీ జీరో లైను, గౌరీ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.201రు కాపురస్తులు KALEPALLI JAGANMOHAN RAO గారి కుమారుడు KALEPALLI MARUTHI PAVAN KUMAR (సెల్ : 7207226055) (సెల్ : 7207226055) అను నేను నా మైనర్ (8 సం॥లు) కుమారుడైన KALEPALLI KETHAN SAI పేరిట గల పాస్‌పోర్ట్ నెం.V0512959 ఒరిజినల్‌ను ది.07-02-2023న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు ఆవరణలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

పాస్‌పోర్ట్ పోయినది

గుంటూరు సిటి, సంగడిగుంట, ఐపిడి కాలనీ జీరో లైను, గౌరీ అపార్ట్‌మెంట్, ఫ్లాట్ నెం.201రు కాపురస్తులు KALEPALLI JAGANMOHAN RAO గారి కుమారుడు KALEPALLI MARUTHI PAVAN KUMAR (సెల్ : 7207226055) అను నేను నా పేరిట గల పాస్‌పోర్ట్ నెం. T5283882 ఒరిజినల్‌ను ది.07-02-2023న గుంటూరు జిల్లా రిజిస్ట్రారు ఆఫీసు ఆవరణలో పోగొట్టుకున్నాను. ఎవరికైనా సదరు పాస్‌పోర్ట్ దొరికిన యెడల పై చిరునామాలో తెలియజేయగలరు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు సిటి, గుజ్జనగుండ్ల 4వ లైను (మసీదు లైను), డోరు నెం.2-4-223రు కాపురస్తులు లేటు షేక్ నాగూర్ మీరా సాహెబ్ గారి భార్య షేక్ మహబూబ్ బీగారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు మరియు ఆమె సోదరియైన షేక్ నాగూర్‌బి జాయింటుగా ది.16-01-1968న గుంటూరు సిటి, కొరిటెపాడు, నాయుడుపేట జీరోలైను నందలి 320 చదరపు గజముల స్థలమును కొనుగోలు చేసినారు. సదరు స్థలము వారిరువురి పేరిటకు జాయింటుగా గుంటూరు జిల్లా రిజిస్ట్రారు వారి కార్యాలయంలో విక్రయ దస్తావేజు నెం. 142/1968 రుగా రిజిష్టరు కాబడినది. అనంతరం నా క్లయింటు సోదరియైన షేక్ నాగూర్‌బి గారు మరణించినారు. దరిమిలా సదరు ఒరిజినల్ దస్తావేజు నా క్లయింటు ఆధీనములోనే ఉండియున్నది.

కాగా, సదరు దస్తావేజు ఒరిజినల్‌ను ది.24-02-2023న గోరంట్ల నుండి ఆర్‌టిఏ ఆఫీసుకు నా క్లయింటు తన మనవడైన షేక్ జానీబాషాతో కలిసి ఆటోలో వెళ్లుచుండగా ఎక్కడో మార్గమధ్యలో పోగొట్టుకున్నారు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినా, సదరు ఆస్తిపై విషయమై గానీ మరియు దస్తావేజు విషయమై గానీ ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

సయ్యద్ ఆసిఫ్ అలీ, అడ్వకేట్
కొబాల్డ్‌పేట, గుంటూరు. 93941 55522

బహిరంగ ప్రకటన

నా క్లయింటు గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం మరియు గ్రామం, లక్ష్మీపురం రోడ్డు, బియస్ఎన్ఎల్ ఆఫీసు దగ్గర, డోరు నెం.6-49రు కాపురస్తులు నేరెళ్ళ సుబ్బారావు గారి కుమారుడు నేరెళ్ళ సదాశివరావు గారి సంజాయిషీ పొంది యావన్మందికీ తెలియజేయునది.

నా క్లయింటు పేరిట గుంటూరు జిల్లా, ఫిరంగిపురం మండలం మరియు గ్రామం 6వ బ్లాకు,డోరునెం.58నందు215.2/9 చదరపు గజముల ఆస్తి కలదు. సదరాస్తి నా క్లయింటు పేరిటకు ది.07-04-1988 న వారి తండ్రిగారైన నేరెళ్ళ సుబ్బారావు గారి నుండి దఖలు దస్తావేజు నెం.240/1988రుగా ఫిరంగిపురం సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో రిజిష్టరు కాబడిన రీత్యా సంక్రమించబడినది. కాగా, సదరు దస్తావేజు ఒరిజినల్‌ను ది.04-03-2023న నా క్లయింటు తన ఇంటి నుండి ఫిరంగిపురం బస్టాండ్ సెంటర్ దగ్గర గల ఫొటోస్టాట్ సెంటర్‌కు జిరాక్సు నిమిత్తం వెళ్లుచుండగా మార్గమధ్యలో పోగొట్టుకున్నారు. కావున సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినా, సదరు ఆస్తిపై విషయమై గానీ మరియు దస్తావేజు విషయమై గానీ ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు, ఆక్షేపణలు ఉన్న యెడల నాకు గానీ, నా క్లయింటుకు గానీ ఈ ప్రకటన ప్రచురితమైన తేదీ నుండి 15 రోజులలోగా తెలియజేయగలరు.

యస్. శ్రీనివాసరెడ్డి, అడ్వకేట్
జిల్లా కోర్టు ఎదురు, నగరంపాలెం, గుంటూరు. 93941 55668

చరిత్రను మలుపు తిప్పిన మహావ్యక్తి మార్క్స్

విశాలాంధ్ర-తెనాలి : దోపిడీకి వ్యతిరేకంగా, పని గంటల తగ్గింపు, జీవించడానికి సరిపడా వేతనం, మెరుగైన పని పరిస్థితులు, ప్రజాస్వామ్య హక్కులను రూపొందించిన మహోన్నత వ్యక్తి కారల్ మార్క్స్ అని ఎ.ఐ.టి.యు.సి. తెనాలి అధ్యక్షులు గురు బ్రహ్మం నివాళులు అర్పించారు. తెనాలి గాంధీనగర్ కార్యాలయంలో మంగళవారం ఎ.ఐ.టి.యు.సి. ఆధ్వర్యంలో కారల్‌మార్క్స్ వర్ధంతి సభ జరిగింది. సభకు ఎ.ఐ.టి.యు.సి. మాజీ అధ్యక్షులు బొల్లిముంత కృష్ణ అధ్యక్షత వహించారు. గురుబ్రహ్మం ప్రసంగిస్తూ కాలంతో నడిచేవారు కొందరుంటే కాలాన్ని నడిపించేవారు చాలా అరుదుగా ఉంటారని అతనే కారల్ మార్క్స్ అని చెప్పారు. 60వ శతాబ్దిని ఆయన ప్రభావితం చేసినట్టు ఇంకెవరూ ప్రభావితం చేయలేదన్నారు. ఐరోపా ఖండంలో భూస్వామ్యదలిజానికి వ్యతిరేకంగా పోరాటాలు సాగాయంటే వాటిని రూపొందించింది కారల్ మార్క్స్ అని చెప్పారు. అధ్యక్షత వహించిన కృష్ణ మాట్లాడుతూ "ప్రపంచ కార్మికులారా ఏకంకండి-పోయేది ఏమీలేదు బానిస సంకెళ్ళు మినహా" అనే పిలుపు ప్రపంచ ప్రఖ్యాతి వహించిందన్నారు. కోట్లాది కార్మికులు పీడిత పాలిత వర్గాలు, బడుగు బలహీన వర్గాలు తమ విముక్తి కోసం మార్క్సిజం వెలుగులో పోరాడుతున్నాయని నివాళులు అర్పించారు. సభా ప్రారంభంలో కార్మికులు, కర్షకులు, మహిళలు పూలతో ఆయన చిత్రపటానికి శ్రద్ధాంజలి ఘటించారు. కార్యక్రమంలో యం.శ్రీకాంత్, కోటిరెడ్డి, శివయ్య, వెంకటరామయ్య, మేరి, ఫ్రాన్సెస్, ప్రజా సంఘాల కార్మికులు పాల్గొన్నారు.

కారల్ మార్క్స్ వర్ధంతి

విశాలాంధ్ర-మంగళగిరి : మంగళగిరి(వేములపల్లి శ్రీకృష్ణ భవన్) సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఉదయం కారల్ మార్క్స్ 140వ వర్ధంతిని మంగళగిరి నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్నితిరుపతయ్య కారల్ మార్క్స్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి చిన్ని తిరపతయ్య, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య మాట్లాడుతూ జర్మన్ శాస్త్రవేత్త, తత్వవేత్త, ఆర్థికవేత్త, సామాజికవేత్త, పాత్రికేయుడు, సోషలిస్టు విప్లవకారుడు. ప్రస్తుత జర్మనీలోని ట్రయర్ పట్టణంలో మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన మార్క్స్, రాజకీయ ఆర్థికశాస్త్రం, హెగెలియన్ తత్వశాస్త్రం చదువుకున్నారన్నారు. యుక్తవయస్సులో మార్క్స్ ఏ దేశపు పౌరసత్వం లేని స్థితిలో, లండన్లో జీవితం గడిపాడని, లండన్‌లోనే మరో జర్మన్ ఆలోచనాపరుడైన ఫ్రెడెరిక్ ఏంగెల్స్‌తో కలిసి తన చింతన అభివృద్ధి చేసుకుంటూ, పలు పుస్తకాలు ప్రచురించాడన్నారు. 1848 నాటి కరపత్రమైన కమ్యూనిస్ట్ మేనిఫెస్టో వాటన్నిటిలోకీ సుప్రసిద్ధమైందన్నారు. తదుపరి కాలపు మేధో, ఆర్థిక, రాజకీయ చరిత్రను అతని రచన ప్రభావితం చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి జాలాది జాన్ బాబు, రైతు సంఘం మంగళగిరి నియోజకవర్గ కార్యదర్శి యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ పట్టణ అధ్యక్షులు అన్నవరపు ప్రభాకర్‌రావు, ఏఐటీయూసీ నాయకులు చిన్ని సత్య నారాయణ, చేనేత కార్మిక సంఘం కోశాధికారి దొడ్డి ఈశ్వరరావు, పంతగాని మరియదాసు, గోహార్ జానీ, శివరాత్రి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వ్యవసాయ శాఖ

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ శాఖ కమీషనర్ కార్యాలయము, గుంటూరు వారు 12"x16"x5" సైజు కలిగి కనీసం 7 ప్రత్యేక అరలతో కూడిన లెదరు ల్యాప్ టాప్ బ్యాగులు 300 సంఖ్య కొనుగోలు చేయుటకు నిర్ణయించారు. ఆసక్తి కలిగిన వ్యక్తులు, ఏజెన్సీలు చుట్టుగుంట లోని వ్యవసాయ కమీషనర్ కార్యాలయములోని సహాయ వ్యవసాయ సంచాలకులు (మీడియా విభాగము) నందు సంప్రదించి ఒక బ్యాగు నమూనాతో పాటు సీల్డు కవరులో ధరలు పేర్కొంటు తేది.16-03-2023న సా॥ 5 గం॥ లలోపు దరఖాస్తులను సమర్పించవలసినదిగా కోరుచున్నాము.

సం/- వ్యవసాయ కమీషనర్, వ్యవసాయ శాఖ

విశాలాంధ్ర
పల్నాడు జిల్లా

సీపీఐ నాయకులు అంజి మృతి

విశాలాంధ్ర-వినుకొండ: సీపీఐ సీనియర్ నాయకులు కారుమంచి బాల వీరాంజనేయులు (అంజి 65) సోమవారం రాత్రి మృతి చెందారు. స్థానిక రెడ్డి నగర్‌లో ఆయన స్వగృహంలో అకాల మృతి చెందారు. వీరికి భార్య కుమారుడు ఉన్నారు. అంజి మృతి పట్ల సీపీఐ నియోజకవర్గ సమితి తీవ్ర సంతాపం తెలిపింది. ఆయన గత 40 ఏళ్లుగా పార్టీ పట్ల అంకిత భావంతో పనిచేస్తూ నియోజవర్గంలో పట్టణంలో జరిగిన అన్ని పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పార్టీ జరిపిన అన్ని ఆందోళన కార్యక్రమాల్లో అంజి ముందు భాగాన ఉండేవారు. అలాగే ఆనాటి కమ్యూనిస్టు యోధులు కీర్తిశేషులు వయకంటి శివప్రసాద్. యార్లగడ్డ వెంకట శేషయ్యలకు అంజి ఎంతో చేదోడు వాదోడుగా ఉంటూ. మంచి గుర్తింపు పొందారు. అంజి మృతి వార్త తెలుసుకున్న సీపీఐ నియోజకవర్గ సమితి కార్యదర్శి బూదాల శ్రీనివాసరావు ఆయన మృతదేహన్ని సందర్శించి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఆ కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులు అర్పించిన వారిలో ఏఐటీయూసీ నాయకులు బి.చిన్న. పిన్నబోయిన వెంకటేశ్వర్లు. కే మల్లికార్జునరావు. పొట్లూరి వెంకటేశ్వర్లు, డి.సాంబయ్య తదితరులు ఉన్నారు.

ఆవిర్భావ సభకు తరలివెళ్లిన నాయకులు

విశాలాంధ్ర-వినుకొండ: జనసేన 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వినుకొండ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు కొంజేటి నాగశ్రీను రాయల్ అధ్వర్యంలో చలో మచిలీపట్నం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాగశ్రీను నియోజకవర్గం వ్యాప్తంగా 30 కి పైగా వాహనాలు ఏర్పాటు చేసి సుమారు 800 మంది జనసేన కార్యకర్తలు భారీ ర్యాలీగా తరలివెళ్లారు. ఉదయం పట్టణంలో గల హనుమాన్ నగర్ 12వ లైన్ లోని జనసేన పార్టీ ఆఫీస్ నందు జనసేన జెండా ఆవిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. అనంతరం అన్ని కలుపుకొని భారీ ర్యాలీగా బయలుదేరి స్థానిక బస్టాండ్ సెంటర్‌లో గల బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం నిర్వహించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు కొంజేటి నాగశ్రీను రాయల్ మాట్లాడుతూ జనసేన ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. జనసేన పార్టీ వినుకొండ పట్టణ అధ్యక్షుడు పఠాన్ ఈసుబ్ ఖాన్, శావల్యపురం మండల అధ్యక్షుడు అడపాల అనిల్, నూజెండ్ల మండల ఉపాధ్యక్షుడు పసుపులేటి రజిబాబు, ప్రోగ్రాం కమిటీ సభ్యుడు యాదాల వెంకటేష్, మంచాల వెంకటేష్, జనసేన సీనియర్ నాయకులు కామిశెట్టి కిషోర్, ఆశ మనోహర్, గండికోట మణికంఠ, రమేష్ యాదవ్, శ్యామ్, మహిళలు పాల్గొన్నారు.

మచిలిపట్నంకు తరలివెళ్లిన జనసైనికులు

విశాలాంధ్ర-వినుకొండ: మచిలీపట్నంలిలో జరిగే 10వ జనసేన పార్టీ ఆవిర్భావ సదస్సుకు వినుకొండ పట్టణంలోని స్థానిక జనసేన పార్టీ కార్యాలయం నుండి భారీగా జనసైనికులు బయలుదేరి వెళ్లారు. ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి నిశ్శంకరావు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 50 వాహనాలు, బైక్‌లతో షుమారు 1000 మందికి పైగా జన సైనికులు శివయ్య స్తూపం సెంటర్ మీదుగా ఊరేగింపుగా వెళ్లారు. ఈ కార్యక్రమంలో సుమారు 5 లక్షలు మంది జన సైనికులు హాజరవుతారని అన్నారు. కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. వినుకొండ నియోజకవర్గం నుండి నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విజ్ఞానం పెంపునకు గ్రంథాలయాలు దోహదం

విశాలాంధ్ర-శావల్యాపురం: విద్యార్థులలో విజ్ఞానాన్ని పెంపొందింపజేసేందుకు గ్రంథాలయాలు ఎంతగానో తోడ్పడతాయని ఉమ్మడి గుంటూరు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బత్తుల దేవానంద్ అన్నారు. మండలంలోని శాఖా గ్రంథాలయాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా గ్రంథాలయంలో ప్రజలకు అందిస్తున్న సేవలు, రిజిస్టర్లు, ఉద్యోగుల సమయపాలన తదితర అంశాలను పరిశీలించారు. బత్తుల దేవానంద్ మాట్లాడుతూ శావల్యాపురంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని గానీ, దాతల సహకారంతో స్థలాన్ని విరాళంగా అందించినా వెంటనే శాశ్వత భవనాన్ని నిర్మిస్తామని తెలిపారు. ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా 1400 డిజిటల్ గ్రంథాలయ నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. ఇప్పటికి రూ.4 లక్షలతో పుస్తకాలు కొనుగోలు చేసి గంథాలయాలకు పంపామని తెలిపారు. గ్రంథాలయ సంస్థ ఎఫ్ఎసీ కార్యదర్శి కందుల ఝాన్సీలక్ష్మి, శావల్యాపురం గ్రంథాలయ శాఖాధికారి గంగవరపు అర్జున్, అటెండర్ చెవల శ్రీరాములు పాల్గొన్నారు.

గ్రామ సచివాలయం ఆకస్మిక తనిఖీ

విశాలాంధ్ర-దుర్గి : మండల కేంద్రంలోని సచివాలయం-1, సచివాలయం-2 కార్యాలయాలను మంగళవారం ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పలు రికార్డులు పరిశీలించారు. వివిధ సమస్యలపై సచివాలయాలకు వచ్చే విజిటర్స్ సంబంధించి స్పందన రికార్డ్స్‌లో నమోదు చేయాలని సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కార్యాలయానికి పట్టిన బూజ్ తొలిగించి పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. అక్కడ ప్రజలకు అందిస్తున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అవసరమైన సర్టిఫికెట్స్ ఎప్పటికప్పుడు అందించే క్రమంలో అప్లికేషను పరిశీలించి వెంటనే స్పందించి పనిచేయాలని ఆదేశించారు. అనంతరం సచివాలయ సిబ్బందికి విధులు గురించి తగు సూచనలు చేశారు.

ఆరోగ్యవంతమైన సమాజం కోసమే...

విశాలాంధ్ర-రెంటచింతల: ఆరోగ్యవంతమైన సమాజాన్ని రూపొందించాలనే లక్ష్యంతోనే ప్రతి ఒక్కరికి మాత్రలు పంపిణీ చేస్తున్నట్లు ఎంపీపీ దాసరి చౌడేశ్వరీ అన్నారు. మంగళవారం జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమాన్ని ప్రారంభించారు. మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలలో కలిపి 10,129 మంది చాల బాలికలకు (1నుండి19 వయస్సు) మాత్రలు పంపిణీ చేసినట్లు పిహెచ్సీ వైద్యులు నర్రా కృష్ణారెడ్డి వెల్లడించారు. కార్యక్రమంలో తహసీల్దార్ కెపుల్లారావు, ఎంఈఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మహిళలకు చీరెలు పంపిణీ

విశాలాంధ్ర-గుంటూరు : జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహిళలు, వృద్ధులకు చీరెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జేఎస్పీ రాయల్ సోల్జర్ అధ్యక్షులు అన్నదాసు వెంకట సుబ్బారావు, తుమ్మల రమేష్, చాకలి పవన్ కళ్యాణ్, కమ్ముల వెంకటేష్, వేముల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయం కార్యక్రమానికి 365 దరఖాస్తులు

విశాలాంధ్ర-నరసరావుపేట కలెక్టరేట్: మంగళవారం పల్నాడు జిల్లా ప్రజల ప్రగతి కోసం నవోదయం కార్యక్రమం కలెక్టరేట్‌లో పెద్ద ఎత్తున జరిగింది. జిల్లాకు చెందిన విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అభివృద్ధికి చెందిన శాఖల అధికారులు, ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి హాజరయ్యారు. ప్రజలంతా ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని తమ పరిస్థితులను సంబంధిత అధికారులకు వివరించి జీవన ప్రగతికి తగిన సహకారం అందించాలని విన్నవించి, దరఖాస్తులను సమర్పించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యార్థులు, యువత, మహిళలు, పెద్దలు వారికి అవసరమైన విద్య, ఉపాధి, ఉద్యోగ, వ్యాపార అవకాశాలు కల్పించాలని సంబంధిత అధికారులకు దరఖాస్తులు అందించారు. వాటిని సచివాలయ అధికారులు సిబ్బంది సహకారంతో ఆన్ లైన్‌లో నమోదు చేసి అధికారులకు పంపి నిశితంగా పరిశీలన జరిపి దరఖాస్తు చేసుకున్న అంశాలకు సంబంధించిన విషయాలపై విచారించి, జిల్లా ప్రజల ప్రగతికి తగిన సహకారం అందించే కార్యక్రమానికి చర్యలు తీసుకుంటామని భరోసా కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లావ్యాప్తంగా 365 దరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. దరఖాస్తుల్లో ఎక్కువగా గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చినవే ఉన్నాయని, గ్రామీణ ప్రాంత ప్రజల జీవన విధానంలో మార్పులు తీసుకు వచ్చేందుకు కృషి చెయ్యాలని, పట్టణ ప్రాంత ప్రజలు కూడా తమకు ఎంతో కీలకమని జిల్లా కలెక్టర్ వారికి కూడా పెద్ద ఎత్తున సమాన అవకాశాలను కల్పిస్తామని పేర్కొన్నారు. ప్రభుత్వ సహకారంతో పాటుగా పలు కంపినీలు, విద్యా, వ్యాపార, బ్యాంకులు వంటి సంస్థలు పేద ప్రజల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నాయని జిల్లా కలెక్టర్ అభినందించారు. ఆయా శాఖల జిల్లా అధికారులు, బ్యాంకర్లు పాల్గొన్నారు.

చెత్త సంపద కేంద్రాలు వినియోగించకుంటే చర్యలు

విశాలాంధ్ర-శావల్యాపురం: గ్రామాలలో నిర్మించిన చెత్త సంపద కేంద్రాలను వినియోగించకపోతే అయా గ్రామ పంచాయతీ కార్యదర్శులపై చర్యలు తీసుకుంటామని డీపీఓ మల్లవరపు విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మండల కేంద్రం శావల్యాపురంలోని చెత్త సంపద కేంద్రాన్ని మంగళవారం అకస్మికంగా సందర్శించారు. ఈసందర్భంగా శావల్యాపురంలో చెత్త సేకరణ కేంద్రాన్ని సందర్శించిన డీపీవో పరిసరాలు పరిశుభ్రతగా లేకపోవడంతో ఈవోపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శిపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. 3రోజులలో పరిసరాలు బాగుచేయించి ఫొటోలు, వీడియోలను తనకు పంపాలని తెలిపారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించి డీపీవో మాట్లాడుతూ పంచాయతీరాజ్ కమిషనర్ ఆదేశాల మేరకు జిల్లాలో రోజుకో గ్రామాన్ని సందర్శించి చెత్తసేకరణ కేంద్రాలు పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. గ్రామాలలో నిర్వహిస్తున్న పారిశుధ్య కార్యక్రమాలను క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేసి అశ్రద్ధ వహించిన ఈవోపీఆర్డీ, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని తెలిపారు. ఎంపీడీవో, ఈవోపీఆర్డీలు గ్రామాలలో పారిశుధ్యంపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని, గ్రీన్ అంబాసిడర్లకు సకాలంలో వేతనాలు, సామాగ్రిని అందించి వారికి పని పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. తాగునీటి పథకం వద్ద క్లోరినేషన్ సక్రమంగా జరగడం లేదని, 6నెలల నుండి ఆపరేటర్కు వేతనం చెల్లించలేదని స్థానికులు డీపీవో దృష్టికి తీసుకెళ్ళగా స్పందించిన డీపీవో సాయంత్రంలోపు సమస్యను పరిష్కరించాలని, క్లోరినేషన్ సక్రమంగా జరిగేలా పర్యవేక్షణ చేయాలన్నారు. ఎంపీడీవో పేరుమీన సీతారామయ్య, ఈవోపీఆర్డీ సుగుణ, కార్యదర్శులు దారివేముల రవీంద్ర, చింతా శ్రీనివాసరావు, కోమటినేని అశోక్ చౌదరి, ముంద్రు మనోహర్, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్: మండల కేంద్రంలో ఆనందపేట నందు విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు కంచర్ల జాన్ బాబు మాదిగ కోరారు. గ్రామంలో కరెంటు పోల్స్ కొత్తవి ఏర్పాటు చేసేందుకు డ్యామేజ్ పోల్స్ కొనుగోలు నిమిత్తం సుమారు రూ.8 లక్షలు మంజూరు అయ్యాయని ఇంత వరకు పోల్స్ ఏర్పాటు చేయలేదని అన్నారు. కాలనీ ఏర్పడి 38 సంవత్సరాల అవుతున్నా సరైన సౌకర్యాలు లేక ప్రజల జీవనం కష్టంగా ఉందని కరెంటు పోల్స్ ఏర్పాటు చేయడం ద్వారా ప్రజల జీవ జనజీవనాలు పెరిగే అవకాశం ఉందని ఆయన అన్నారు. ఒండు తారీకుల లోపే రీడింగ్ తీయాలని కోరారు. లేకుంటే తాము సబ్సిడీ కోల్పోతున్నామని ఆరోపించారు. ఇప్పటికైనా స్పందించి కరెంటు సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కోరారు.

ఘనంగా ఐన్‌స్టీన్ జయంతి

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని మునుగోడు జడ్పీ హైస్కూల్లో మంగళవారం సాయంత్రం ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ జయంతిని నిర్వహించారు. ఆధునిక భౌతికశాస్త్రానికి మూలమైన సాధారణ సాపేక్షత సిద్ధాంతాన్ని ప్రతిపాదించడంతో పాటు, ప్రపంచంలో అత్యంత ప్రముఖ ఫార్ములా అయిన మాస్ ఎనర్జీ, ఈక్విలెన్స్ ఫార్ములాను కనిపెట్టాడని వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డాక్టర్ ఎ.శ్రీనివాస రెడ్డి, పీసీ చైర్మన్ ఎస్‌కే సలావుద్దీన్, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు చంద్రయ్య, కనకదుర్గ, విద్యార్థులు పాల్గొన్నారు.

నులి పురుగు నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : మండల పరిధిలోని సచివాలయాలలో మంగళవారం నులిపురుగుల జాతీయ దినోత్సవంలో భాగంగా మండల పరిధిలోని 75 తాళ్లూరు జేబీ పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి నరసింహారావు ముఖ్య అతిథిగా పాల్గొని నులిపురుగులు మాత్రలను పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే తల్లిదండ్రులు బాధ్యత వహించి నులిపురుగులు మాత్రలను చిన్నారులకు వేయించాలన్నారు. అంగన్వాడి కార్యకర్తలు సర్వే నిర్వహించి ప్రతి చిన్నారికి నులిపురుగు మాత్రలు అందిస్తారని ఆయన అన్నారు. మండలంలోని 20 గ్రామాలలో 8,524 మంది చిన్నారులకు ఆల్బెండజోల్ మాత్రలు ఇప్పుడు వేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ దిలీప్ కుమార్, విజయ్ కుమార్, శ్రీనివాసరావు, సుభాషిని, జేబీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గాయత్రి తదితరులు పాల్గొన్నారు.

పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండాలి

విశాలాంధ్ర-ఫిరంగిపురం: విద్యార్థులు చదువు, ఆటపాటలతో పాటు పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉండాలని మండల జడ్పిటిసి దాసరి కత్తిరేణమ్మ అన్నారు. స్థానిక శాంతిపేటలో ఎలిమెంటరీ స్కూల్ విద్యార్థులకు నుదురుపాడు పిహెచ్‌సి ఆధ్వర్యంలో విద్యార్థులకు నులిపురుగులు మాత్రలు పంపిణీ మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి జడ్పిటిసి ముఖ్య అతిథిగా పాల్గొని మాత్రలను విద్యార్థులతో మ్రింగించారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి సాల్మన్‌రాజు, ఎయన్‌యంలు, ఆశాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రాథమిక స్థాయిలో గుణాత్మక విద్యే లక్ష్యం

విశాలాంధ్ర-తెనాలి : మంగళవారం తాలూకా హైస్కూల్ నందు బోయపాలెం, గుంటూరు వారి ఆధ్వర్యంలో తెనాలి డివిజన్ స్థాయి నాలుగు రోజుల ఉపాధ్యాయ శిక్షణకు తెనాలి మండలం విద్యాశాఖాధికారి డా.ఎం.లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించి మాట్లాడుతూ జాతీయ విద్యా విధానం 2020ను అనుసరించి నిపుణ్ భారత్ సూచనలతో ప్రతి విద్యార్థికి భాషా గణితములో పునాది ముఖ్యాంశముగా పేర్కొన్నారు. ఆటలు, పాటలు, సంగీతం తదితర సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ లెక్చరర్ డా.యం.సౌజన్య, శ్రీనివాస్, స్టేట్ రిసోర్స్ పర్సన్స్ యస్‌యస్ శ్రీనివాస్, పి.మురళీకృష్ణ, కె.రాంబాబు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కార్యకర్తకు ఆర్థిక సహాయం

విశాలాంధ్ర-తాడేపల్లి : గుండిమెడ గ్రామానికి చెందిన గుడివాడ కిరణ్ అనారోగ్యంతో బాధ పడుతున్నారు. విషయం తెలుసుకున్న తాడేపల్లి మండల తెలుగుదేశం పార్టీ మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, గుడివాడ కిరణ్ ఇంటికి వెళ్ళి వారి యోగక్షేమాలు అడిగి తేలుకుని వారికి రూ.10వేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో గుండిమెడ తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, తెలుగుదేశం పార్టీ గ్రామ ప్రధాన కార్యదర్శి నామతోటి నాగరాజు(చిన్న బసవయ్య), ఆనుమోలు సాంబశివరావు, తురక సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి: గ్యాస్ వినియోగదారులు గ్యాస్ ప్రమాదాల నివారణకు కృషి చేయాలని హెచ్పిసి జనరల్ మేనేజర్ అవినాష్ జైన్ అన్నారు. మంగళవారం గౌతమ్ బుద్ధ రోడ్ లోని బ్యాకేంట్స్ హాల్లో గుంటూరు ఉమ్మడి జిల్లా గ్యాస్ డీలర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సేల్స్ మేనేజర్ జై జగదీష్ బాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో గత సంవత్సరం అక్టోబర్ నుండి ఈ సంవత్సరం జనవరి 23 వరకు గ్యాస్ వినియోగదారులకు స్క్రాచ్ కార్డులతో కొత్త కనెక్షన్ ఇవ్వడం జరిగింది. వీటిల్లో బహుమతులు పొందిన గ్యాస్ వినియోగదారులకు మెగా బంపర్ బహుమతులు అందజేయడం జరిగింది. అదేవిధంగా ప్రతిభావంతులైన గ్యాస్ డెలివరీ బాయ్స్‌కు 82 మందికి బహుమతులు సురక్ష మిత్ర పథకం ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో డీజీఎం నారాయణ, మేనేజర్ ఎం శ్రీనివాస్, నన్నపనేని నాగేశ్వరావు వివిధ ప్రాంతాల గ్యాస్ డీలర్స్ పాల్గొన్నారు.

భూముల వివరాలు వెబ్‌ల్యాండ్ 2లో నమోదు చేయాలి

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: సచివాలయాల్లో భూముల రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించేందుకు వీలుగా మొదటి ఫేజ్‌లో భూముల రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లోని భూముల వివరాలను వెబ్ ల్యాండ్ 2 లోకి మార్చి చివరి నాటికి నమోదు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య జిల్లా కలెక్టర్లకు సూచించారు. మంగళవారం తాడేపల్లిలోని ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి ముఖ్యమంత్రి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి పూనం మాలకొండయ్య, స్పెషల్ చీఫ్ సెక్రటరీ రెవిన్యూ జి.సాయి ప్రసాద్, ముఖ్యమంత్రి కార్యదర్శి రేవు ముత్యాల రాజు, అడిషనల్ సిసిఎల్ఏ, కార్యదర్శి ఇంతియాజ్ అహ్మద్‌తో కలసి వైయస్సార్ శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంపై జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో గుంటూరు కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి. రాజకుమారి, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ యం.వెంకట శివరామి రెడ్డి, జిల్లా సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఏ.డి రూప్లా నాయక్ పాల్గొన్నారు.

ముగిసిన మృత్యుంజయ యాగం

విశాలాంధ్ర-వినుకొండ: లోక కళ్యాణార్థం.. వైరస్‌లను పారదోలేందుకు 72 గంటల పాటు శాంతి ఆశ్రమ ట్రస్టు ఆధ్వర్యంలో చేపట్టిన అహో రాత్రి మహా మృత్యుంజయ యాగం ప్రపంచానికి అందిందని... దిగ్విజయంగా పూర్తి అయిందని పూజ శ్రీ హిమాలయ గురుజీ తెలిపారు. వినుకొండ సమీపంలోని సాయి బాబా మందిరం ఆవరణలో జరుగుతున్న యాగం... చివరి రోజు మంగళవారం పూర్ణాహుతి కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ముఖ్యంగా పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే జివి ఆంజనేయులు, ఎం.పి.పి పగడల జయశ్రీ వెంకట రామిరెడ్డి, దాల్ మిల్లర్లు రామదుగు. కోటేశ్వరరావు, తాతా. రమేష్, కొప్పురావూరి. సుధాకర్, పరుచూరి సత్యనారాయణ, పెనుగొండ ఆంజనేయులు, ప్రవీణ్ దంపతులు హాజరయ్యారు. అనంతరం పూర్ణాహుతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జివి మాట్లాడుతూ హిమాలయ గురుజీ ప్రపంచ శాంతి..లోక కళ్యాణం కోసం చేస్తున్న యాగం.. మానవాళి ఆరోగ్యం. జీవన శైలిపై ఎంతో ఉపయోగకరం ఉంటుందని అన్నారు. ఎంపీపీ మాట్లాడుతూ.. తమ ప్రాంతంలో ఇలాంటి పుణ్య కార్యక్రమాలు జరుపుకోవడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

నోట్: ఈ వార్తకు ఆప్లికేషన్ ఉంది.

శరవేగంగా తాగునీటి పథకం పనులు

విశాలాంధ్ర-మాచర్ల : పట్టణవాసుల దాహార్తిని తీర్చేందుకు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకట్రామిరెడ్డి చొరవతో మంజూరైన బుగ్గవాగు మంచినీటి పథకం పనులు శరవేగంగా జరుగుతున్నట్లు ఆ పార్టీ సీనియర్ నాయకులు రామిశెట్టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ మేరకు పట్టణంలోని 4వ వార్డు ఫైర్ స్టేషన్ రోడ్డులో రూ.2 కోట్ల వ్యయంతో 10 లక్షల లీటర్ల సామర్థ్యం కలిగిన ఓవర్ హెడ్ ట్యాంక్ నిర్మాణ పనులను పబ్లిక్ హెల్త్ ఏఈ మహమ్మద్ ఖాసిం, మెగా ఇంజనీరింగ్ ప్రతినిధి సాగిల బాలకోటిరెడ్డి మంగళవారం పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. రామిశెట్టి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా మాచర్ల పట్టణవాసులకు కలగా మిగిలిన బుగ్గ వాగు మంచినీటి పథకంను మంజూరు చేయించి వాటికి రు.54 కోట్ల నిధులను కేటాయించేలా ఎమ్మెల్యే పీఆర్కే సోదరుడు పీవీఆర్ కృషి మరువలేనిది అన్నారు. అలాగే ప్రతి ఇంటికి నీటి కుళాయిలు ఏర్పాటు చేసేందుకు పైప్ లైన్లను సిద్ధం చేసినట్లు ఆయన తెలిపారు. వాటర్ ట్యాంక్, కుళాయి పైప్ లైన్ పనులు శరవేగంగా జరుగుతుండడంతో నెహ్రూనగర్ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేస్తూ పిన్నెల్లి సోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.

వరిగడ్డి వాము దగ్ధం

విశాలాంధ్ర-శావల్యాపురం: మండలంలోని ఇర్లపాడు పంచాయతీలో వరిగడ్డి వాము దగ్ధమైన సంఘటన సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం బొప్పూడి వీరాంజి, శ్రీనివాసరావులకు చెందిన 10 ఏకరాల వరిగడ్డి వాములకు గుర్తు తెలియని వ్యక్తులు అర్ధరాత్రి నిప్పు పెట్టారని, మంటలను అదుపు చేసేందుకు స్థానికులు ప్రయత్నించినప్పటికి మంటలు ఏగిసి పడటంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. వినుకొండ నుంచి అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేసింది. కాలిపోయిన గడ్డివాము విలువ సుమారు ఒక లక్షా 20వేల రూపాయల వరకు ఉంటుందని రైతు తెలిపాడు.

నులి పురుగుల నిర్మూలనతో సంపూర్ణ ఆరోగ్యం

విశాలాంధ్ర-శావల్యాపురం: నులి పురుగుల నిర్మూలనతో చిన్నారులకు సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని వైద్యాధికారి డాక్టర్ సయ్యద్ ఇబ్రహీం అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని వేల్పూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలను మంగళవారం అందజేశారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ పిల్లల్లో రక్తహీనత నివారణకు నులి పురుగుల మాత్రలు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ఈకార్యక్రమంలో పిఎంసి చైర్మన్ పల్లపాటి శ్రీనివాసరావు, హెచ్ఎం జంగాల అనిత, సూపర్వైజర్ ఉమాదేవి, ఏఎన్ఎంలు అమరలింగేశ్వరి, విజయమ్మ, ఎంఎల్ హెచ్పిలు మాదురి, శ్యామలత, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రొంపిచర్ల: మండలంలో మంగళవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలంలో రొంపిచర్ల, వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రముల పరిధిలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నతపాఠశాలలో, అంగన్వాడీ కేంద్రాలలో గల విద్యార్థులకు ఆల్ బెండో జోన్ మాత్రలు పంపిణీచేశారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో తహశీల్దార్ జి.అంకారావు, జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు షేక్ మొహిద్దీన్ సాహెబ్, అదేవిధంగా వి.రెడ్డిపాలెం ప్రాథమిక ఆరోగ్యకేంద్రము పరిధిలోగల ఎపి మోడల్ స్కూల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో, మండల పరిషత్ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో, అంగన్వాడీ కేంద్రాలలో ప్రధానోపాధ్యాయులు, వైద్యసిబ్బంది విద్యార్థులకు ఆల్ బెండో జోన్ మాత్రలు పంపిణీచేశారు. ఆయా ప్రాథమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులు డాక్టర్ స్వాతి, ఎస్.రేవతిభాయి, ఎం.మురళీ ధర్, హెల్త్ సూపర్‌వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

విశాలాంధ్ర-మంగళగిరి: క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న గుంటూరు వాస్తవ్యులు జ్యోతికి మందుల ఖర్చుల నిమిత్తం ఆమె భర్త అయినా శ్రీనివాసులుకి విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ తరఫున, విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ఆఫీస్ నందు, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ చేతుల మీదగా రూ.5వేల చెక్కును ఆర్థిక సాయంగా అందించారు. ఈ కార్యక్రమానికి విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కాగితాల స్వాతి, విజయ హెల్త్ కేర్ ట్రస్ట్ ట్రెజరర్ బొద్దేటి రమేష్, బీసీ సంక్షేమ సంఘం నాయకులు తిరువీధుల కిరణ్, ఉడత శ్రీనివాస్, తదితరులు పాల్గొని మనోధైర్యాన్ని నింపారు.

ఎలక్షన్ విధులు సక్రమంగా నిర్వహించాలి

విశాలాంధ్ర-పొన్నూరు: పొన్నూరు అర్బన్ బిఎల్‌ఓలు, సూపర్వైజర్లు విధిగా ఎన్నికల విధులు నిర్వహించాలని నియోజకవర్గ ఎన్నికల అధికారి వై హరహరనాథ్ అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో జరిగిన బిఎల్ఓ, సూపర్వైజర్ల అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమానికి మున్సిపల్ కమిషనర్ డాక్టర్ ఎన్ రాధ అధ్యక్షత వహించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు తప్పనిసరిగా ఓటరు కార్డుకు ఆధార్ లేదా ప్రకటించిన ఆధారాలను అనుసంధానం చేయాలని సూచించారు.

పార్టీకి పూర్వ వైభవం తేవాలి

విశాలాంధ్ర-పెదకూరపాడు రూరల్ : అచ్చంపేట మండల నాయకులతో పెదకూరపాడు నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ సమావేశమై గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయాలని, నాయకులకు దిశ దశ నిర్దేశం చేశారు. గ్రామాల్లో వైసీపీ వారు మన ఓట్లను తొలగించడానికి ప్రయ త్నాలు చేస్తున్నారని, గ్రామ వలంటీర్లు వైసీపీ వారి దొంగ ఓట్లు చేరుకునే ప్రక్రియ మొదలుపెట్టారని, వాటిని అడ్డుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. వైసీపీ వారు గ్రామాల్లో అభివృద్ధి చేయకుండా అభివృద్ధి జరిగిందని గ్లోబల్ ప్రచారాన్ని చేస్తున్నారని, దీనిని తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. ఇసుక మాఫియా, మద్యం, గ్రావెల్, రేషన్ మాఫియా గురించి గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి అవగాహన రాహిత్యంతో ఒక్కొక్క మనిషికి రూ.6 లక్షల అప్పులు భారం మోపాడని ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వ్యక్తులకు సరైన ప్రాధాన్యత కల్పిస్తానని భరోసా ఇచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు నందిగం ఆశీర్వాదం, రాష్ట్ర మైనార్టీ సెల్ ఉపా ధ్యక్షులు మస్తాన్ షరీఫ్, నల్లజాల సదాశివరావు, మొక్కపాటి గిరిబాబు, పొట్ల శ్రీనివాసరావు, వాసిరెడ్డి రవిచంద్, తాళ్లూరు లక్ష్మీనారాయణ, గొళ్ళమూడి పూర్ణచంద్రరావు, లింగాపురం శంకర్, నాగవరం సంపత్, ఆవుల గురునాథం, కోట చంటి, పలకలూరు బోల్లయ్య. కొమ్మవరపు సీమోను, కొమ్మవరపు ఏసుపాదం, వంకాయలపాటి సీమోను, వడ్లమూడి ప్రభుదాస్ తదితరులు పాల్గొన్నారు.

జీతాలు ఇవ్వడం లేదని ఫిర్యాదు

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గి, ఓబులేశునిపల్లె గ్రామాల గ్రీన్ అంబాసిడర్లు వేర్వేరుగా మంగళవారం సాయంత్రం మండల పరిషత్ కార్యాలయానికి వెళ్లి తమకు జీతాలు ఇవ్వడం లేదని ఎంపీడీఓ షేక్ గౌసియాబేగం వద్ద తమ బాధను వ్యక్తం చేశారు. వెంటనే ఆమె స్పందించి సంబంధిత కార్యదర్శితో ఫోన్లో మాట్లాడి వారికి జీతాలు సర్దుబాటు చేయాలని సూచించారు.

నులిపురుగుల నిర్మూలనతోనే ఆరోగ్యం

విశాలాంధ్ర-దుర్గి: నులిపురుగుల నిర్మూలనతోనే ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటారని ఎంపిపి యేచూరి సునీత సాయిశంకర్, జడ్పీటీసీ శెట్టిపల్లి యల్లమంద అన్నారు. దుర్గి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు మంగళవారం దుర్గి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో వారు ముఖ్య అతిధులుగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు ఆరోగ్య వంతంగా ఉండాలని ఆశయంతో ప్రభుత్వం నులిపురుగుల నిర్మూలనకు ఆల్బేండ్ జోల్ మాత్రలు ఉచితంగా పంపిణీ చేస్తుందన్నారు. 700మంది విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలన మాత్రలను ఎంపిపి సునీత సాయి శంకర్, జడ్పీటిసి యల్లమంద, ఎంపీడీఓ గౌసియాబేగం, డాక్టర్ లావణ్య, హెచ్ఎం మల్లికార్జునరావు, పీఎంసి చైర్మన్ తోటకూర వెంకటేశ్వర్లు, హెల్త్ సూపరువైజర్ ఎండి రెహమాన్‌లు పంపిణీ చేశారు.

పరిశుభ్రతపై దృష్టి పెట్టాలి

విశాలాంధ్ర-నూజెండ్ల: ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో జిలాని భాష అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా మండలంలోని పలు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలలో ఆల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఆల్బెండజోల్ ఈ మాత్రల వలన రక్తహీనత నుండి ఉపశమనం కలుగుతుందని వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని అన్నారు. జడ్పిటిసి జడ్డా సభ్యులు రామయ్య, ఎంపీపీ మేడం జయరామిరెడ్డి,మండల కన్వీనర్ నక్కానాగిరెడ్డి, ఉపాధ్యాయులు కిరణ్ బాబు, రాధిక, ఏఎన్ఎంలు, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి దుర్మరణం

విశాలాంధ్ర-చిలకలూరిపేట: నరసరావుపేట మార్గంలో చిలకలూరిపేట పట్టణంలోని పోలిరెడ్డి పాలెం ఆంజనేయస్వామి గుడి ఎదురుగా మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు దుర్మరణం చెందాడు. చిలకలూరిపేట పట్టణంలోని కృష్ణారెడ్డి డొంక ప్రాంతానికి చెందిన కంభంపాటి సుధీర్ బాబు(39) ద్విచక్ర వాహనంపై నరసరావుపేట వైపు వెళ్తుండగా చిలకలూరిపేట వైపు వస్తున్న మినీ ట్రాన్స్ పోర్ట్ వాహనం ఢీకొంది. దీంతో సుధీర్ బాబు రోడ్డుపై పడి తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న చిలకలూరిపేట 108 సిబ్బంది ఈఎంటి శోభన్ బాబు, పైలెట్ రాములు హుటాహుటిన సంఘటనాల స్థలానికి చేరుకొని పరిశీలించగా అప్పటికే సుధీర్ బాబు మృతి చెంది ఉండడాన్ని గుర్తించారు. అర్బన్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని దర్యాప్తు చేస్తున్నారు.

నులిపురుగుల నివారణ దినోత్సవం

విశాలాంధ్ర-యడ్లపాడు: మండలంలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య వైద్యశాల ఆధ్వర్యంలో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలలోని విద్యా ర్థులకు ఆలెబెండజోల్ టాబ్లెట్‌లను పంపిణీ చేశారు. అంగన్‌వాడి సెంటర్లలో ఏడాది నిండిన బాలబాలికలకు కూడ టాబ్‌లెట్లను మింగించారు. ఈ కార్యక్రమం గ్రామాలలోని ప్రజాప్రతినిధులు, అధికారులు లాంఛనంగా ప్రారంభించారు. తహాశీల్దార్ నాంపల్లి నగమల్లేశ్వరరావు, లింగరావు పాలెం సర్పంచ్ మాబు సుభాని, ఎంపీటీసి రాఘవయ్య తదితరులు ప్రారంభించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సీహెచ్‌ఓ పున్నారావు, ఆరోగ్య శాఖకు చెందిన రాజశేఖర్, కోటేశ్వరరావు, గంగానమ్మ, పెర్సీ, ఏన్ఎం లు, అంగన్వాడీ వర్కర్స్, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన ఎంఈవో

విశాలాంధ్ర-చిలకలూరిపేట: చిలకలూరిపేట పట్టణంలోని డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మునిసిపల్ ప్రాథమిక కేవిఆర్ నగర్ పాఠశాల ను ఎంఈవో కే లక్ష్మి సందర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో నిర్వహించే నిర్మాణాత్మక మదింపు, ఎఫ్ఏ 4 పరీక్షల నిర్వహణ తీరును పరిశీలించారు. విద్యార్థులు పరీక్ష రాసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఉపాధ్యాయుల విద్యార్థుల తరగతి వారీగా రిజిస్టర్‌లు పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు గురించి వివరాలు సేకరించారు. రైస్ రిజిస్టర్ చిక్కి రిజిస్టర్ ఎగ్ రిజిస్టర్ మధ్యాహ్న భోజన టేస్టే రిజిస్టర్ పరిశీలించారు. ఆల్ బెండజోలే టాబ్లెట్స్ పంపిణీ కార్యక్రమం జాగ్రతలు పాటించి నిర్వహించాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కే సుధ, ఉపాధ్యాయులు పోటు శ్రీనివాసరావు, ఏ నీలిమ, టి కుమారీ పాల్గొన్నారు.

ఆవిర్భావ సభకు తరలివెళ్లిన ఇప్పటం గ్రామస్తులు

విశాలాంధ్ర-తాడేపల్లి : మచిలీపట్నంలో జనసేన ఆవిర్భావ సభకు తాడేపల్లి మండలం ఇప్పటం గ్రామం నుంచి రెండు బస్సుల్లో గ్రామస్తులు తరలివెళ్లారు. ఈ ఆవిర్భావ సభకు వచ్చే జనసైనికుల కోసం 5 వేల పులిహోర ప్యాకెట్లు ఇప్పటం గ్రామంలో తయారు చేసి తీసుకువెళ్లారు.

పిల్లల ఆరోగ్యం కోసం ఆల్‌బెండ్‌జోల్ తప్పనిసరి

విశాలాంధ్ర - బాపట్ల : పిల్లల ఆరోగ్యం కోసం తప్పనిసరిగా ఆల్ బెండ్ జోల్ మాత్రలు ఇవ్వాలని కలెక్టర్ విజయ కృష్ణన్ పిలుపునిచ్చారు. మంగళవారం జాతీయ నులుపురుగుల నిర్మలనా దినోత్సవం సందర్భంగా బాపట్ల సూర్యలంకలోని కేంద్రీయ విద్యాలయంలో విద్యార్థులకు ఆల్‌బెండ్‌జోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని ఈ నెల14వ తేదీ నుండి 18 వరకు ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. విద్యార్థులు తప్పనిసరిగా ఏడాదికి రెండుసార్లు నులిపురుగుల నివారణకు ఆల్‌బెండ్‌జోల్ మాత్రలు ఇవ్వాలని సూచించారు. పిల్లలకు మాత్రలు వాడడం వల్ల పూర్తి ఆరోగ్యంగా ఉంటారన్నారు. పిల్లలు ఆరోగ్యంగా జీవించి మంచి లక్ష్యాలను సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యలంక ఎయిర్ ఫోర్స్ కమాండర్ ఆర్.ఎస్.చౌదరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి విజయమ్మ, కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపల్ బి.నాగేశ్వరరావు, తహాశీల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంగా ఉంటేనే చదువులో రాణింపు

విశాలాంధ్ర - చీరాల : నులిపురుగుల నివారణ మందు తీసుకోవడం ద్వారా రక్తహీనత నియంత్రణ అయి పోషకాల గ్రాహ్యత పెరగడమే కాకుండా వ్యాధి నిరోధక శక్తి ఏకాగ్రత పెరిగి, నేర్చుకోగల సామర్థ్యం పెరుగుతుందని చీరాల మునిసిపల్ కమిషనర్ ఐసయ్య అన్నారు. జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా ఎఆర్ఎం ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అల్బెండజోల్ మాత్రలని మింగించే కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు బిసాల్మన్ రాజు మాట్లాడుతూ ఆరోగ్య విద్యలో భాగాలైన పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత పరిశుభ్రత, మరుగు దొడ్లను వాడటం, వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యులు శిరీష, జాకబ్, స్వాతి కిరణ్ జ్యోతిరావు, సైన్స్ ఉపాధ్యాయులు పవని భానుచంద్ర మూర్తి, వెలుగొండా రెడ్డి, కుమార్, రమణారావు, హెల్త్ సెక్రటరీ సాయి కుమారి, ఆశా కార్యకర్త రాజశ్రీ తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణకు మాత్రలు వాడాలి

విశాలాంధ్ర - రేపల్లె : నులిపురుగుల మాత్రలను చిన్నారులు తప్పనిసరిగా వాడాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సుజాత తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం పురస్కరించుకొని మండలంలోని కారుమూరులో విలేజ్ హెల్త్ క్లినిక్ సిబ్బంది ప్రాథమిక పాఠశాలలో పిల్లలందరికీ మాత్రలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల్లో అనారోగ్యానికి కారణమయ్యే నులిపురుగుల నివారణ కొరకు వైద్య ఆరోగ్యశాఖ ద్వారా నులిపురుగుల మాత్రలు విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. కడుపులో నులిపురుగులు వృద్ధి చెందితే పిల్లలు అనారోగ్యానికి గురవుతారని, రక్తహీనత, పోషకాల లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, శ్రద్ధ లోపం, వికారం, వాంతులు, విరోచనాలు, బరువు వంటి లక్షణాలు ఉంటాయన్నారు. ఏఎన్ఎం లక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, ఆశా కార్యకర్తలు వాణిశ్రీ, బాలమని రాఘవర్ధిని, పాల్గొన్నారు.

పవన్ కళ్యాణ్ సభకు తరలిన జన సైనికులు

విశాలాంధ్ర - రేపల్లె : జనసేన పార్టీ 10 వ ఆవిర్భావ బహిరంగ సభకు నియోజకవర్గ నుండి భారీగా కార్యకర్తలు వెళ్లినట్లు ఆ పార్టీ నాయకులు గల్లా చందు తెలిపారు. బుధవారం పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనసేన పార్టీ నియోజకవర్గంలోని చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం, రేపల్లె మండలంలోని జనసేన పార్టీ కార్యకర్తలు అభిమానులు ర్యాలీగావెళ్ళే క్రమంలో క్రమశిక్షణ పాటించాలని కోరారు. జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మత్తి భాస్కరరావు, పట్టణ అధ్యక్షులు రాతంశెట్టి మహేష్, నాయకులు గళ్ళ వెంకయ్య, చందోలు ప్రసాదు తదితరులున్నారు.

నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - బల్లికురవ : జాతీయ నులిపురుగుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని 10114 మంది విద్యార్థిని విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలు పంపిణీ చేసినట్లు మండల వైద్యాధికారి రమీజు అహ్మద్ తెలిపారు. అన్ని గ్రామాలలోని పాఠశాలలో స్కూల్ హెచ్ఎం, అంగన్వాడీలు, ఏఎన్ఎంలు మధ్యాహ్నం భోజనం చేశాక విద్యార్థులతో ఈ మాత్రలు మింగించారు. సూపర్వైజర్లు శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, కోటేశ్వరరావు,ప్రేమలీల వైద్య సిబ్బంది ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

జె పంగులూరు : రక్తహీనత, నులిపురుగుల నివారణ కోసం అల్బెండజోల్ మాత్రలు వాడాలని డాక్టర్ శివ చెన్నయ్య అన్నారు. జాతీయ నులిపురుగుల దినోత్సవం సందర్భంగా మంగళవారం మండలంలోని చందలూరు గ్రామంలోని మండల ప్రాథమిక పాఠశాలలో నులిపురుగుల మాత్రలు పంపిణీ చేశారు.మండల పరిధిలోని అన్నీ పాఠశాలల్లో విద్యార్థిని, విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేసినట్టు మండల విద్యాధికారి డాక్టర్ మల్లికార్జునరావు తెలియజేశారు. మధ్యాహ్నం భోజనం అనంతరం పాఠశాల హెచ్ఎంలు, ఏఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు విద్యార్థుల చేత మాత్రలు మింగించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది,ఉపాధ్యాయులు,అంగన్వాడీలు పాల్గొన్నారు.



నిజాంపట్నం : నులిపురుగులతో పలు అనారోగ్య సమస్యలు తలెత్తుతాయని కూచినపూడి పీహెచ్‌సీ వైద్యశాల సూపర్వైజర్ మురళి తెలిపారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా సోమవారం అడవులదీవి జడ్పీ హైస్కూల్, కొత్తపాలెం బీసీ రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థులకు ఆల్బెండాజోల్ టాబ్లెట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2 సంవత్సరాల చిన్నారుల నుంచి 19 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలందరూ నులిపురుగుల నివారణ కొరకు మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులందరూ ఈ మాత్రలు వేసుకొని ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. ఈ మాత్రల వల్ల అనేమియా (కడుపు నొప్పి), రక్త హీనత, బుద్ధి మాంద్యం, సోమరితనం, తదితర వ్యాధుల నివారణకు అవకాశం కలుగుతుందని తెలిపారు.అందువల్ల విద్యార్థులు అందరూ ఈ మాత్రలను వేసుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని అయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు, ఆశాలు, అంగన్వాడి టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

పది పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి: కలెక్టర్

విశాలాంధ్ర - బాపట్ల : పదో తరగతి పబ్లిక్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె.విజయకృష్ణన్ ఆదేశించారు. పదో తరగతి పరీక్షల నిర్వహణపై జిల్లాస్థాయి అధికారుల సమన్వయ సమావేశం మంగళవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్‌లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల జీవితాలు మార్చే పదోతరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లాలో 331 పాఠశాలల నుంచి 17,344 మంది విద్యార్థులు పబ్లిక్ పరీక్షలకు హాజరవుతున్నారన్నారు. వీరి కోసం 103 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఏప్రిల్ 3 నుంచి 18వ తేదీ వరకు పదోతరగతి పరీక్షలు ఉంటాయన్నారు. ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12:45 గంటల వరకు రెగ్యులర్ విద్యార్థులకు పరీక్ష జరుగుతుందన్నారు. ఇదే క్రమంలో మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఓపన్ స్కూల్ పరీక్షలు జరుగుతాయన్నారు. పరీక్షా సమయానికి అర్ధగంట ముందుగా పరీక్షా కేంద్రానికి విద్యార్థులు హాజరు కావాలని స్పష్టం చేశారు. పరీక్షలలో మాస్ కాపీ యింగ్ జరుగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ పక్కాగా అమలు చేయాలని, పోలీస్ బందోబస్తు నియమించాల న్నారు. సెల్ ఫోన్లు అనుమతించరాదన్నారు. మరుగుదొడ్లు, తాగునీరు, విద్యుత్ సౌకర్యం కల్పించాలన్నారు. కేంద్రాల సమీపంలో జిరాక్స్ మిషన్లు మూత వేయించాలన్నారు. విద్యుత్ సరఫరాలో అంత రాయం లేకుండా చూడాలన్నారు. పరీక్షా కేంద్రానికి విద్యార్థులు సకాలంలో చేరుకునేలా ఆర్.టి.సి. బస్సులను నడపాలని ఆదేశించారు. పబ్లిక్ పరీక్షలు సమర్థంగా నిర్వహించడానికి స్పాట్ ఆఫీసర్లను ప్రత్యేకంగా నియమించాలని కలెక్టర్ తెలిపారు. ప్రశ్నాపత్రాలు లీక్ గాకుండా పటిష్టమైన పోలీస్ భద్రత కల్పించాలన్నారు. ప్రశ్నాపత్రాలు తరలించడానికి వాహనాలు సిద్ధం చేసుకోవాలన్నారు. 103 మంది చీఫ్ సూపరింటిండెంట్లు, మరో 103 డిపార్ట్ మెంటల్ ఆఫీసర్లు, రూట్ ఆఫీసర్లుగా తొమ్మిది మందిని, మరో తొమ్మిది మందిని అసిస్టెంట్ రూట్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. 10 ఫ్లయింగ్ స్క్వాడ్ లను, 870 మంది ఇన్విజిలేటర్లను నియమించినట్లు తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె. శ్రీనివాసులు, అడిషనల్ ఎస్పీ మహేష్, డీఈవో పి.వి. రామారావు, వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి విజయలక్ష్మి, డి.పి.ఓ. వై.శంకర్ నాయక్, ఆర్.టి.ఓ. చంద్ర శేఖర రెడ్డి, ఆర్.టి.సి. ఆర్.ఎమ్. రామారావు, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

శిలాఫలకాలు తొలిగిస్తే చరిత్ర మారదు: గాదె

విశాలాంధ్ర - బాపట్ల : శిలాఫలకాలు తొలగించినంత మాత్రానా చరిత్ర మారదని చేసిన మంచి పనులు, అభివృద్ధి ప్రజలు చిరకాలం గుర్తించుకుంటారని మాజీమంత్రి వైసీపీ నాయకుడు గాదె వెంకటరెడ్డి తెలిపారు. పట్టణంలోని పటేల్‌నగర్ తన నివాసంలో మంగళవారం గాదె మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పదేళ్ల ఎమ్మెల్యే పదవీకాలంలో రూ. 146 కోట్లు ఖర్చు చేసి డైనేజీ, తాగునీరు, సీసీరోడ్లు పలు అభివృద్ధి కార్యాక్రమాలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో చేపట్టానన్నారు. వీటి ప్రారంభోత్సవానికి అప్పటి ముఖ్యవ ంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, జయపాల్‌రెడ్డి, కొణిజేటి రోశయ్య వచ్చారన్నారు. పట్టణంలోని మున్సిపల్ కార్యా లయం వద్ద పట్టణంలో చేపట్టిన అభివృద్ధి పనులకు నిదర్శనంగా దిమ్మెను నిర్మించి దిమ్మెకు మూడు పక్కల ముగ్గురు పేర్లతో శిలాఫలకాలను ఏర్పాటు చేశామన్నారు. ప్రజానాయుకులు ఆవిష్కరించిన దిమ్మను నేడు పూర్తిగా తొలగించి శిలాఫలాలను పక్కన పడేశారన్నారు. ఈ విషయంపై కమీషనర్‌ను ప్రశ్నించగా డివైడర్ మార్చి కొత్త దిమ్మను ఏర్పాటు చేసేటప్పుడు పెడతామని తెలిపారన్నారు. తొలగించిన దిమ్మె డివైడర్‌కు ఎమ్మెల్యే కోన రఘుపతి తండ్రి కోన ప్రభాకర్‌రావు విగ్రహం, ఎన్టీఆర్ విగ్రహం, గుర్రం జాషువా విగ్రహాలు ఉండగా ఈ ఒక్క దిమ్మె పగలగొట్టడం ఏంటనీ కమీషనర్‌ను ప్రశ్నించగా రాజకీయం సార్ మేము చేసేదేమి లేదు సార్ అని బదులిచ్చారన్నారు. ఇటువంటి ఘటనలకు పాల్పడటం చాలా దుర్మార్గమైన విషయమని దీని వెనుక మున్సిపల్ అధికారులు బాధ్యులా రాజకీయ నాయకుల బాధ్యులా అని సమగ్రమైన విచారణ జరపాలని కోరుతున్నామన్నారు. శిలాఫలాలు తీసివేస్తే గాదె వెంకటరెడ్డి బాపట్లకు ఏమి చేయలేదు అని చెప్పేందుకే మీ అలోచన అని ప్రశ్నించారు. బాపట్లలో జరుగుతున్న పరిస్థితిపై వైసీపీ అధిష్టానానికి వివరించనున్నట్లు గాదె తెలిపారు. నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో పట్టణంలోని దగ్గుమల్లివారిపాలెం, మున్సిపల్ కార్యాలయం వద్ద వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేశానని మున్సిపల్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్సార్ ధాన్య విగ్రహం తొల గించి పట్టణం శివారులో ఏర్పాటు చేయటం ఏమిటనీ ప్రశ్నించారు. తొలగించిన వైఎస్సార్ విగ్రహాన్ని అదే స్థానంలో ఏర్పాటు చేయాలని గాదె డిమాండ్ చేశారు. బాపట్లకు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి చేసిన సేవలకు గుర్తింపుగా చీలు రోడ్ సెంటర్‌ను వైఎస్సార్ సర్కిల్‌గా నామకరణం చేయాలన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకువెళ్లనున్నట్లు తెలిపారు. ప్రభుత్వంపై వ్యతిరేఖత ఉందని వైసీపీ ఓడిపోవటం ఖాయమని పలు రకాలుగా అనుకుంటున్నారని ఇవే మీ జరగవని జగన్ ముఖ్యమంత్రి కావటం తధ్యమ న్నారు. వైసీపీ ప్రభుత్వం దేవాలయ, క్రైస్తవ భూముల పరిరక్షణకు భూసమస్యల పరిష్కారానికి జిల్లా స్థాయిలో కమిటీ వేయటం హర్షణీయం అన్నారు. రాష్ట్రంలో వైసీపీ అన్నీ వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుం దని సుపరిపాలన సాగుతుందని పార్టీని ప్రజలంతా దీవించాలని గాదె కోరారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు అల్లం గోపికృష్ణ, చింతా కిషోర్, గిరిజారాణి, దేగల రవిరెడ్డి తదితరులున్నారు.

విశాలాంధ్ర
బాపట్ల జిల్లా

ఎస్సీ ఎస్టీ కేసులు సాంకేతికతతో విచారించాలి: ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : వృత్తి నైపుణ్యత సాంకేతిక పరిజ్ఞానంతో ఎస్సీ ఎస్టీ కేసులు విచారణ జరపాలని ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. జిల్లాలో డీఎస్పీలతో వర్చువల్ విధానంలో ఎస్సీ ఎస్టీ కేసులపై ఎస్పీ సమీక్షించారు. జిల్లాలో ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్ట్ ప్రకారం నమోదైన కేసుల వివరాలు, వాటి పురోగతి అడిగి తెలుసుకున్నారు. కేసు ఫైల్స్‌ను పరిశీలించి కేసులలో దర్యాప్తు, నిందితుల అరెస్ట్, ఛార్జిషీటు దాఖలు విషయాలలో పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ ఫిర్యాదులు అందిన వెంటనే సంఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టాలన్నారు. కేసుల విచారణ సమయంలో బాధితులతో మర్యాదగా పారదర్శకంగా, నిష్పక్షపాతంగా వ్యవహరిస్తూ త్వరితగతిన విచారణ పూర్తి చేసి నిర్దేశిత కాల వ్యవధిలో కోర్టులో చార్జిషీట్ దాఖలు చేయాలన్నారు. ఎస్సీ, ఎస్టీ కేసుల నమోదు దర్యాప్తులో అలసత్వం వహించిన పోలీస్ అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రేపల్లె,చీరాల డీఎస్పీలు టి. మురళి కృష్ణ, పి. శ్రీకాంత్, డి.సి.ఆర్.బి డీఎస్పీ జి. లక్ష్మయ్య, డి.సి.ఆర్.బి సీఐ బాలమురళి కృష్ణ, స్పెషల్ బ్రాంచ్ సీఐ ఏ.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రమోషన్ డే వేడుకలు

విశాలాంధ్ర-కొల్లూరు: వివేక హైస్కూల్‌లో ప్రమోషన్ డే వేడుక లను మంగళవారం ఘనంగా నిర్వహించారు. వివేక ఎడ్యుకేషన్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రోటరీ క్లబ్ సభ్యులు ఈదర వెంకట పూర్ణ చంద్రరావు, కన్నెగంటి మురళి, డాక్టర్లు చందు ఉదయ్ భాస్కర్, అర్చన రెడ్డి, లాయర్ కోగంటి లక్ష్మి జగదీశ్వరమ్మలు పాల్గొని విద్యార్థులకు విద్యాలో పలు మెలుకువల గురించి తెలిపారు. అనంతరం ఒకటవ తరగతి నుండి తొమ్మిదో తరగతి విద్యార్థులకు పట్టభద్రుల వేషధారణలు ధరించి సర్టిఫికేట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివేక విద్యాసంస్థల డైరెక్టర్ రావిపాటి వీరానారాయణ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లుగుత్తా వెంకటరత్నం, కె రామరాజు, ప్రిన్సిపాల్,ఉపాధ్యాయిని ఉపాద్యాయులు, తల్లిదండ్రులు ఉన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారం పంపిణీ

విశాలాంధ్ర-పర్చూరు: పర్చూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని నాగులపాలెం బధిరుల పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించారు. రోటరీ అధ్యక్షులు నాగభైరు శ్రీనివాసరావు ఆర్థిక సహకారంతో పాలు, గుడు, ఆహార పదార్థాలను అందించారు. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమౌతున్న సమయంలో పౌష్టికాహారం ఉపయో గార్ధంగా ఉంటుందని పాఠశాల నిర్వాహకుడు కోమటి ఆంజనేయులు తెలిపారు. రోటరీ ప్రతినిధులకు ధన్యవాదములు తెలిపారు. కార్యక్రమంలో రోటరీ కార్యదర్శి పంబి సదానందరెడ్డి, ప్రతినిధులు పాబోలు వెంకన్న, కొల్లా సుబ్బారావు, ఉపాధ్యాయినిలు ఉమాదేవి, అనూష ఉన్నారు.

విద్యార్థుల ఆరోగ్యానికి 'ఆల్‌బెండజోల్' మాత్రలు

విశాలాంధ్ర-పర్చూరు: విద్యార్థుల ఆరోగ్యానికి అల్‌బెండజోల్ మాత్రలు దోహదపడతాయని ఎంపిడిఓ లక్ష్మీదేవి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం పాఠశాలల్లోని విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులలో అనాశక్తికి, రక్తహీనతకు నులిపురుగులు కారణమని, వాటిని నివారించకలిగితే పరీక్షల సమయంలో ఉత్సాహకంగా, ఉత్తేజంగా, మానసికంగా దృఢంగా ఉంటారని, 0 వయస్సు నుండి 19 ఏళ్ళ వరకు ఉన్న పిల్లలు మాత్రలు మింగాలని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి డి.నాగేశ్వరరావు, ప్రధానోపాధ్యాయులు ఈదర రాజశేఖర్, బొజ్జా సురేష్, సీఆర్‌పీలు ఉమామహేశ్వరరావు, సాయికుమార్ ఉన్నారు.

నేటి నుంచి ఇంటర్ పరీక్షలు

విశాలాంధ్ర-పర్చూరు: ఇంటర్ మీడియట్ పరీక్షలు బుధవారం నుండి ప్రారంభమౌతాయని బీఏఆర్ అండ్ టీఏ జూనియర్ కళాశాల పరీక్షల ముఖ్య నిర్వహణాధికారి జి.రత్నకుమారి మంగళవారం తెలిపారు. స్థానిక జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో నూతలపాడు, నాగులపాలెం, పర్చూరు కళాశాలల విద్యార్థులు పరీక్షలకు హాజరవుతారని, సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, విద్యా ర్థులకు అసౌకర్యం కలుగకుండ ఏర్పాట్లు చేశామని తెలిపారు. పరీక్షలు ఉదయం 9 నుండి 12 గంటల వరకు జరుగుతాయని, కేంద్రం వద్ద 144వ సెక్షన్ అమలులో ఉంటుందని, ఇంటర్ పరీక్షలకు 264 మంది విద్యార్థులు హాజరవుతారని రత్నకుమారి తెలిపారు.

మాత్రల ద్వారా నులిపురుగుల నివారణ

విశాలాంధ్ర-అద్దంకి : ఆల్‌బెండాజోల్ మాత్రల ద్వారా శరీరంలో నులిపురుగులను నివారించవచ్చునని కెఆర్‌కె ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మోహనరావు విద్యార్థులకు సూచించారు. మంగళవారం కళాశాల విద్యార్థులకు ఆల్‌బెండాజోల్ మాత్రలను పంపిణీ చేశారు. శరీరంలో నులిపురుగులు రక్తహీనతకు గురిచేస్తాయని, వాటి నివారణకు ప్రతి ఒక్కరూ ఆల్‌బెడాజోల్ మాత్రలను వేసుకోవాలన్నారు.

జనసేన సభకు తరలిన జనసైనికులు

విశాలాంధ్ర-అద్దంకి : జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని మచిలీపట్నంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తలపెట్టిన సభకు అద్దంకి ప్రాంతం నుంచి మంగళవారం 500మంది జనసైనికులు 5బస్సుల్లో తరలివెళ్ళారు. జనసేన అద్దంకి నియోజకవర్గ కోఆర్డినేటర్ గనిమిశెట్టి కృష్ణ నేత్రుత్వంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివెళ్లారు.

చలో మచిలీపట్నంకు తరలిన నాయకులు

విశాలాంధ్ర - బాపట్ల రూరల్ : మచిలీపట్నంలో జరుగుతున్న జనసేన ఆవిర్భావ దినోత్సవానికి బాపట్ల నుండి జనసేన నాయకులు తరలివెళ్లారు. జనసేన పార్టీ 10 వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా బాపట్ల జనసేన పార్టీ కార్యాలయం నందు ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి నామన వెంకట శివన్నారాయణ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం ర్యాలీగా చలో మచిలీపట్నంకు జనసేన నాయకులు వెళ్లారు.

నేటి నుంచి ఇటర్మీడియట్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - రేపల్లె : ఇంటర్మీడియట్ పరీక్షలు నేటి నుండి ప్రారంభం కానున్నాయి. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షలు జరుగుతాయి. పరీక్షల నిర్వాహణకు అన్ని ఏర్పాటు పూర్తి చేసినట్లు ఇంటర్మీడియట్ బోర్డు అధికారులు తెలిపారు. విద్యార్థులను ఉదయం 8.30 నుంచే పరీక్షా కేంద్రాలలోనికి అనుమతి ఇస్తారు. 9 గంటలు దాటితే కేంద్రాలలోనికి అనుమతించమని తెలిపారు. రేపల్లె డివిజన్‌లో ఉన్న 9 మండలాలకు గాను 10 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు.

భూముల రీసర్వే నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలి

కలెక్టర్ కె.విజయకృష్ణన్

విశాలాంధ్ర - బాపట్ల : భూముల రీసర్వే ప్రక్రియ ఆయా గ్రామాల్లో నిర్దేశించిన గడువులోగా పూర్తిచేయాలని కలెక్టర్ కె.విజయకృష్ణన్ తెలిపారు. రీసర్వే ప్రక్రియపై మండల సర్వేయర్లతో మంగళవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో సర్వే పూర్తి చేసిన భూములలో ఈ నెల 31వ తేదీలోగా హద్దురాళ్ళు వేయాలని చెప్పారు. హద్దురాళ్లు వేసే ప్రక్రియపై సర్వే అధికారులు ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. జె.పంగులూరు, చందలూరులో ఏడు వేల ఎకరాల భూములు సర్వే మిగిలి పోవడంపై ఆరా తీశారు. జాగర్లమూడి, యద్దనపూడిలో సర్వే ప్రక్రియ జాప్యంపై ప్రశ్నించారు. చినగంజాం మండలం కడవకుదురు గ్రామంలో సర్వే పనులు ఊపందుకోవాలన్నారు. భూసేకరణ ప్రక్రియలో మండల సర్వేయర్లు బాధ్యతగా వ్యవహరించాలన్నారు. సచివాలయాలలో భూముల సర్వే కోసం వచ్చే అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సర్వే ప్రక్రియలో గ్రామసర్వేయర్లు చురుకుగా పనిచేసేలా అధికారులు పర్యవేక్షించా లన్నారు. కోలలపూడి గ్రామంలో 890 హద్దురాళ్లు వేయాల్సి ఉండగా ప్రస్తుతం 520 హద్దురాళ్లు వేయడంపై ఆమె వివరాలు అడిగి తెలుసుకున్నారు. అడుసుమల్లి గ్రామంలో నాలుగు రోజుల్లో హద్దురాళ్లు వేయడం పూర్తి చేయాలన్నారు. అధికారులు, సర్వేయర్లు సర్వే ప్రక్రియపై నిర్లిప్తిత వీడాలని ఆమె పలు సూచనలు చేశారు. అనంతరం మండలాలు, గ్రామాల వారీగా సర్వే ప్రక్రియపై జిల్లా సంయుక్త కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు సమీక్షించారు.ఈ సమావేశంలో సర్వే ల్యాండ్స్ రికార్డ్స్ ఏ.డి. మురళీకృష్ణ, మండల సర్వేయర్లు పాల్గొన్నారు.

మత్స్య సంపద రక్షణకు ఆలీవ్ రిడ్ల తాబేళ్లు

- సముద్రంలోకి తాబేళ్ల పిల్లలను వదిలిన కలెక్టర్, ఎస్పీ

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాలో సూర్యలంక సముద్ర తీరములో ఎకో టూరిజంగా అభివృద్ధి చేయడానికి ప్రభుత్వాని ప్రతిపాదనలు పంపినట్లు కలెక్టర్ విజయ కృష్ణన్ వెల్లడించారు. మంగళవారం బాపట్ల సూర్యలంక తీరంలో మంగళవారం ఆలీవ్ రిడ్లి సముద్ర తాబేళ్లను కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్.పి వకుల్ జిందాల్ సముద్రములోకి వదిలారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యాత్రికులు సముద్ర తీరప్రాంతంలో ఉన్న ఆలీవ్ రిడ్లి సముద్ర తాబేళ్ల గుడ్లను కనబడితే పారవేయకుండా అటవీశాఖ అధికారులకు అప్పగించాలన్నారు. సముద్రలో మత్స్య సంపదకు ముప్పు వాటిల్లకుండా ఆలీవ్ రిడ్లి సముద్ర తాబేళ్లను సముద్రంలోకి వదలడం జరుగుతుందన్నారు. సూర్యలంక సముద్రతీరంలో ఆలీవ్ రిడ్లి సముద్ర తాబేళ్లను వదిలి పెట్టడము చాలా సంతోషంగా ఉందన్నారు. సముద్ర తీరంలో అలీవ్ రిడ్లి సముద్ర తాబేళ్ల గుడ్లు పొదగడానికి 7 ప్రాంతాలను ఎంపిక చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్.పి మహేష్,సూర్యలంక ఎయిర్ ఫోర్స్ కమాండర్ ఆర్.ఎస్.చౌదరి, తహాశీల్దార్ కవిత, తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో గంజాయి, మాదకద్రవ్యాలు నిర్మూలించాలి

- ఎస్పీ వకుల్ జిందాల్

విశాలాంధ్ర - బాపట్ల : జిల్లాను గంజాయి మాదకద్రవ్యాల రహిత జిల్లాగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు ఎస్పీ వకుల్‌జిందాల్ తెలిపారు. పోలీస్ అధికారులతో జూమ్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించి గంజాయి అరికట్టుట, సీసీ కెమెరాలు ఏర్పాటు రాత్రి గస్తీ నిర్వహణపై విస్తృతంగా సమీక్షించి పలు సూచనలుచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ విద్యార్థులు, యువతకు గంజాయి, డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను వివరిస్తూ వారిలో చైతన్యం కలిగించుటకు సంకల్పం అనే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రధాన కూడళ్లలో తప్పని సరిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేపట్టాలని తెలిపారు. బీటు వ్యవస్థని మరింత సమర్థవంతమగా నిర్వహించినప్పుడే నేరాలను నియంత్రించగలుగుతామని తెలిపారు.ప్రాపర్టీ నేరాలు జరగకుండా బీట్ వ్యవస్థను పటిష్టం చేయాలని, ప్రతి బీట్ వాహనానికి సైరన్ ఉండాలన్నారు. బీట్ పరిధిలోని పాత నేరస్తులు, సస్పెక్ట్ లు, అనుమానుతుల గురించిన సమాచారం తెలుసుకొని ఉండాలన్నారు. రాత్రిపూట గస్తీ తిరిగే సమయంలో ఎవరైనా అనుమానంగా కనిపిస్తే వారిని విచారించి వారి వేలిముద్రలను ఫింగర్ ప్రింట్ డివైస్ ద్వారా సేకరించాలన్నారు. సిసి కెమెరాల గురించి ప్రజలకు, వ్యాపారస్తులకు అవగాహన కల్పించాలన్నారు. ఒక సిసి కెమెరా 10 మంది పోలీసులతో సమానమని, సిసి కెమెరాల సమాచారం ఆధారంగా కేసుల ఛేదన సులభతరం అవుతుందన్నారు. సంకల్పం కార్యక్రమంలో భాగస్వాములైన యాజ మాన్యానికి DRUGS AWARE INSTITUTION అను సర్టిఫికెట్‌ను అందజేయాలన్నారు. జిల్లాలో గంజాయి మీద ఉక్కుపాదం మోపి సమూలంగా అరికట్టాలన్నారు. గంజాయి సంబంధిత కేసులలో ముద్దాయిలుగా ఉన్న వారిపై సంబంధిత పోలీస్ స్టేషన్ లలో షీట్స్ తెరవాలని అధికారులకు సూచించారు.

వినియోగదారుల రక్షణ చట్టంతో నష్టపరిహారం పొందండి

- నేడు వినియోగదారులు హక్కుల దినోత్సవం

విశాలాంధ్ర - చీరాల : వినియోగదారుల ఉద్యమ పితామహుడిగా పేరుగాంచిన 'రాల్ఫ్‌నాడార్' కృషివల్లే ప్రపంచమంతటా వినియోగదారుల ఉద్యమ సంఘాలు ఏర్పడ్డాయని మేలుకొలుపు వినియోగదారుల సంరక్షణ సంఘం కార్యదర్శ దాసరి ఇమ్మానియేలు తెలిపారు. అంతర్జాతీయ వినియోగదారులు హక్కుల దినోత్సవం సందర్భంగా హక్కులపై ఆయన మాట్లాడుతూ వినియోగదారుల సంక్షేమం, సేవలు,విద్య అంశాల్లో నెలకొన్న అనిశ్చితి వల్లే ప్రత్యేక హక్కుల కోసం గతంలో ప్రపంచవ్యాప్తంగా అనేక ఉద్యమాలు జరిగాయన్నారు. తొలుత 1920లో ప్రారంభమైన వినియోగదారుల ఉద్యమం క్రమక్రమంగా వివిధ దేశాలకు వ్యాపించిందన్నారు. 1962లో మార్చి 15న అప్పటి అమెరికా దేశాధ్యక్షుడు జాన్ ఎఫ్.కెన్నెడి దేశ పౌరుల కోసం ప్రప్రథమంగా వినియోగదారులకు హక్కులు ప్రకటించారన్నారు. 1972లో అంతర్జాతీయ వినియోగదారుల సంఘాల సంస్థ ప్రాంతీయ సంచాలకుడు అన్వర్ ఫజల్ మార్చి 15 తేదీన ప్రపంచ వినియోగదారుల హక్కుల దినోత్సవంగా పరిగణించాలని తీర్మానించినట్లు తెలిపారు. భారతదేశంలో 1986లో వినియోగదారుల రక్షణ చట్టం అమల్లోకి వచ్చిందని చట్టం మరింత బలోపేతం చేస్తూ 2019లో చట్ట సవరణ చేశారన్నారు. వినియోగదారులకు రక్షణ హక్కు,సమాచార హక్కు, వస్తు సేవల చేసుకునే హక్కు, ప్రాతినిధ్య హక్కు,విజ్ఞాపన హక్కు,విద్య హక్కుల ప్రయోజనాలు కలుగుతాయన్నారు. వినియోగదారుల రక్షణ- మానవ ప్రాణాలకు,ఆస్తికి ప్రమాదకారక వస్తువులు, సేవల నుంచి రక్షణ పొందే హక్కు ఉందన్నారు. అవసరాలు తీర్చడమే కాకుండా,దీర్ఘకాలం మన్నే వస్తు,సేవలను పొందాలన్నారు.

గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలి

విశాలాంధ్ర - భట్టిప్రోలు : జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలను వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ సీఈఓ ఎ. మోహనరావు అన్నారు. స్థానిక మండల పరిసత్ కార్యాలయంలో మంగళవారం మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో 42 లేఅవుట్లలో గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో లేఅవుట్లలో మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న జిల్లా పరిషత్ రోడ్లు నిర్మాణాలు పూర్తి చేసేందుకు సహకరించాలని, పలు సమస్యలను సీఈఓ మోహనరావు దృష్టికి తీసుకు వచ్చారు. సీఈఓను అధికారలు, ప్రజాప్రతినిధులు శాలువాలు, పూలమాలలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి తీరువీదుల ఉదయ భాస్కరి, ఎంపిడిఓ జి. చంద్రశేఖర్ పాల్గొన్నారు.

నులిపురుగు మాత్రలు పంపిణీ

విశాలాంధ్ర - భట్టిప్రోలు : నులిపురుగుల నివారణలో భాగంగా స్థానిక తమ్మన మల్లికార్జునరావు ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక ప్రభుత్వ వైద్యశాల ఆధ్వర్యంలో నులి పురుగు మాత్రలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ దారా రవికిరణ్మయి నులిపురుగు మాత్రలను పంపిణీ చేసి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. విద్యార్థులు నులి పురుగులు మాత్రలను తప్పనిసరిగా తీసుకోవాలని వైద్యురాలు పద్మజ అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు సి. రామకోటేశ్వరరావు, ఏఎన్ఎం కె. రత్నకుమారి, వెల్ఫేర్ అసిస్టెంట్ నాగలక్ష్మి, సురేష్, మాహిళా కానిస్టేబుల్ తిరుమల తదితరులు పాల్గొన్నారు.